ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -94 పేజీలు - 08 వెల - 06/-

మంగళవారం 15 జులై 2025

# మద్యం నాణ్యతలో రాజీ పడొద్దు



## హెచ్చరికలు ఫస్ట్... పెనాల్టీలు నెక్స్ట్

**ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ముందు హెచ్చరికలు...**

**ఆ తర్వాతే పెనాల్టీలు: సీఎం చంద్రబాబు**



## ఆర్టీజీఎస్ పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష

- డేటా లేక్, డేటా అనుసంధానంపై చర్చ
- నేరాలు జరగకుండా చూడాలని సూచన
- మద్యం నాణ్యతలో రాజీ పడొద్దు
- బ్రాండెడ్ మద్యాన్నే సరఫరా చేయాలి
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి,**జులై 14 (రిపబ్లిక్ న్యూస్)** అనుమానాస్పదంగా ఉన్న బ్రాండ్ల విక్రయాలను నిలిపివేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో ఆబ్కారీశాఖపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు, నాణ్యత ఉన్న మద్యం విక్రయాలు మాత్రమే రాష్ట్రంలో జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాన్ డ్యూటీ- పెయిడ్ లిక్కర్, నాటు- సారా విక్రయాలు జరగకూడదని స్పష్టం చేశారు. నాణ్యతతో కూడిన మద్యం విధానాన్ని పారదర్శకంగా అమలు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొత్త విధానంతో మద్యం అక్రమాలకు చెక్ పెట్టడం వల్ల ప్రభుత్వ ఆదాయం పెరిగిందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున నకిలీ బ్రాండ్ల విక్రయాలు రాష్ట్రంలో జరిగాయని, దీంతో ప్రజల ఆరోగ్యం పాడైందని చంద్రబాబు అన్నారు. 2014-19 మధ్య అమలైన మద్యం పాలసీ, గత ప్రభుత్వ హయాంలో అమలైన మద్యం పాలసీ విధానంపై అధ్యయనం చేసి నివేదికను ప్రజల ముందు ఉంచాలని సీఎం అధికారులకు దిశానిర్దేశర చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న మద్యం పాలసీతో రెవెన్యూ పెరిగిందన్నారు. నూతన మద్యం పాలసీ అమలు తర్వాత గతంతో పోలిస్తే కనీసం రూ.10 నుంచి రూ. 100 వరకు ధరలు తగ్గినట్టు- అధికారులు సీఎంకు వివరించారు. మద్యం ద్వారా దోపిడీ ఉండకూడదనే ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రతి నెలా కొనుగోలుదారులపై రూ.116 కోట్ల రూపాయల మేర భారం తగ్గుతుందని అధికారులు తెలిపారు.మిగతాది 2లో...



# జలవివాదంపై కేంద్రం చొరవ

- ఇరు రాష్ట్రాల సిఎంలతో 16న పాటిల్ భేటీ
- చంద్రబాబు,రేవంత్ రెడ్డిలకు ఆహ్వానం
- నేడు ఢిల్లీ వెళ్లనున్న ఎపి సిఎం చంద్రబాబు

న్యూఢిల్లీ/అమరావతి,**జులై 14 (రిపబ్లిక్ న్యూస్)** ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదంపై చర్చకు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16న దిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావాలని కేంద్రం కోరింది. ఈ మేరకు వీరిద్దరిని ఆహ్వానిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ సర్క్యులర్ విడుదల చేసింది. ఈ భేటీకి హాజరయ్యేందుకు ఇద్దరు సీఎంలకు వీలవుతుందో లేదో తెలపాలని పేర్కొంది. మరోవైపు కృష్ణా, గోదావరి వాటాల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై రాష్ట్రంలోని ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని సీఎం కోరనున్నారు.మిగతాది 2లో...

# సాక్ష్యంగా ఫోన్ రికార్డింగులు

- భార్య ఫోన్ సీక్రెట్ రికార్డింగ్.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- భార్య నుండి విడాకులు కోరిన బఠిండాకు చెందిన వ్యక్తి
- రికార్డింగులు సాక్ష్యంగా పరిగణించవచ్చని తెలిపిన సుప్రీం
- నిఘా పెట్టే పరిస్థితి వచ్చిందంటే వైవాహిక బంధం ఎంతగా బీటలు వారిందోనన్న సుప్రీంకోర్టు

2లో



# రేషన్ కార్డు పేదవాడి ఆకలి తీర్చే ఆయుధం

**నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి**

- పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు
- పేదలకు సన్నబియ్యం ఊసే ఎత్తలే
- కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ
- కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి
- బీఆర్‌ఎస్ హయాంలో బెల్ట్ షాపులకే ప్రాధాన్యం
- రైతులకు రుణమాఫీ...బోనస్ ఇచ్చిన ఘనత మాది
- కెసిఆర్ కట్టిన కాళేశ్వరం..కూలేశ్వరంగా మారింది
- ఇందుకు వారిని అక్కడే ఉరితీసినా నష్టం లేదు
- నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ

**బిఆర్‌ఎస్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్**



నల్గొండ,**జులై 14 (రిపబ్లిక్ న్యూస్):**బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు.మిగతాది 2లో...

# తెలంగాణ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్



- దేశంలో పలువురు ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల బదిలీలు
- ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఏపీ హైకోర్టు జడ్జిగా జస్టిస్ బట్టు దేవానంద్

2లో

# ర్యాంకర్లను సన్మానించిన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

**జాతీయ స్థాయిలో తెలుగు విద్యార్థుల సత్తా**

**ఉండవల్లి నివాసంలో విద్యార్థులను కలిసిన మంత్రి నారా లోకేశ్**

**రాష్ట్రానికి గర్వకారణంలా నిలిచారని అభినందనలు**

అమరావతి,**జులై 14 (రిపబ్లిక్ న్యూస్)**



నీట్ యూజీ, జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో అద్భుత ర్యాంకులు సాధించిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. రాజమండ్రికి చెందిన డి.కార్తీక్ రామ్ నీట్ యూజీ పరీక్షలో ఓపెన్ కేటగిరీలో జాతీయ స్థాయిలో 19వ ర్యాంక్, ఏపీ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించగా, జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో పాలకొల్లుకు చెందిన కోటిపల్లి యశ్వంత్ సాత్విక్ 113వ ర్యాంక్, రాజమండ్రికి చెందినమిగతాది 2లో...

# గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

## కొత్తగా ముగ్గురు గవర్నర్ల నియామకం

**ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్రపతి**

- హర్యానా గవర్నర్‌గా
- ప్రొఫెసర్ ఆషింకుమార్
- ఘోష్, లడఖ్ లెఫ్టినెంట్
- గవర్నర్‌గా కవీందర్ గుప్తా





2లో

# భారత్ నెట్ కార్యక్రమంతో ఫైబర్ నెట్ అనుసంధానం




- ఫైబర్ నెట్‌లో వైసీపీ కార్యకర్తల్ని నియమించి దోచుకున్నారు: సీఎం చంద్రబాబు
- ఏపీ ఫైబర్ నెట్ పై సీఎం చంద్రబాబు సమీక్ష
- సంస్థను మళ్లీ గాడినపెడదాం అంటూ అధికారులకు దిశానిర్దేశం
- కొత్త విధానాలు అమలు చేసి కనెక్షన్లు పెంచుకోవాలని సూచన

అమరావతి,**జులై 14 (రిపబ్లిక్ న్యూస్)**
గతంలో 2014-19 మధ్య ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని... దీన్ని తిరిగి గాడిలో పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో అన్నారు. సంస్థ ముందున్న సవాళ్లు, ఆర్థిక సమస్యలు, ఫైబర్ నెట్‌ను పూర్తి స్థాయిలో గాడిన పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు, కొత్త పాలసీ నిర్ణయాలపై సోమవారం నాడు సచివాలయంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు.మిగతాది 2లో...

# మద్యం నాణ్యతలో రాజీ పడొద్దు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుతో పోలిస్తే ఏపీలో విక్రయిస్తున్న 30 ప్రముఖ బ్రాండ్ల మద్యం ధరలు తక్కువగా ఉన్నాయన్నారు. పర్మిట్ రూమ్‌లను అనుమతించే అంశంపై కమిటీ- అధ్యయనం చేసిన అనంతరం నిర్ణయం తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.

ఆబ్కారీ శాఖలో ఆర్టిఫిషియల్ ఇం-టె-లిజెన్స్(ఏఐ) లాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అమలు చేసి ట్రేస్ అండ్ ట్రాకింగ్ వ్యవస్థను పటిష్ఠంగా అమలు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. డిస్టిలరీల నుంచి బేవరేజెస్ కార్పొరేషన్, దుకాణాల వరకు వాహనాల కదలికలపై రియల్ -టైమ్‌లో ట్రాకింగ్ మెకానిజం ఏర్పాటు- చేసుకోవాలన్నారు. జీపీఎస్ పరికరాల ద్వారా మానిటర్ చేయాలని చెప్పారు. ఆన్‌లైన్ నగదు లావాదేవీలను ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు సూచించారు.నేరాలు జరిగాక కట్టడి చేయడమే కాదు.. జరగకుండా చూసుకోవాలి.. ప్రమాదాలు జరిగాక స్పందించడం కాదు.. ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆర్టీజీఎస్ పనితీరుపై సోమవారం నాడు రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. వాట్సాప్ గవర్నెన్స్, డేటా లేక్, డేటా అనుసంధానం వంటి అంశాలపై చర్చించారు. అనుమానితులను గుర్తించే ఫేషియల్ రికగ్నేషన్ వ్యవస్థ పని తీరు మీద అధికారులు డెమో ఇచ్చారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "నేరగాళ్ల భరతం పట్టేందుకు టెక్నాలజీని వినియోగించుకోవడం మంచిదే. అయితే నేరం జరిగిన తర్వాత వారిని ట్రేస్ చేసి.. ఆ తర్వాత వారికి శిక్షలు పడేలా చేయడంతో పాటు.. అసలు నేరాలు జరగకుండానే చూడాలి. ముందుగానే అనుమానితులను గుర్తించాలి. వారి కదలికలను ట్రేస్ చేయాలి. వారు ఏ తరహా నేరాలకు పాల్పడ్డారనే అంశాన్ని కూడా డేటా బేస్ లో పెట్టుకోవాలి. వారి కదలికలను గుర్తించి అలెర్ట్ అయితే చాలా వరకు నేరాలను కట్టడి చేయవచ్చు. రౌడీ షీటర్లు, క్రిమినల్స్ కు వారి వారి నేరాలను బట్టి డేటాలో కలర్ కోడింగ్ ఇవ్వాలి. అలాగే కొన్ని ప్రమాదాలను ముందుగా గుర్తించగలిగితే.. వాటిని ముందుగానే నివారించవచ్చు. ఈ మేరకు ఆర్టీజీఎస్ పని తీరు మెరుగుపడాలి" అని చంద్రబాబు చెప్పారు.

హెచ్చరికలు ఫస్ట్... పెనాల్టీలు నెక్ట్స్

"రాష్ట్రంలోని అన్ని సీసీ కెమెరాలను అనుసంధానం చేయాలి. ట్రాఫిక్ మేనేజ్మెంట్ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. ట్రాఫిక్ రద్దీ వంటిది జరగ్గకుండా చూసుకోవాలి. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి వెంటనే చలానాలు విధించకుండా.. సిగ్నల్ జంప్ చేస్తున్న వాహనాల ఫొటోలను ముందుగా వారికి పంపాలి. అలా రెండు మూడుసార్లు చూసి.. వారిలో మార్పు రాకుంటే అప్పుడు చలానాలు విధించాలి. సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పెద్ద పెద్ద చదువులు చదివిన వారు కూడా సైబర్ నేరాలకు బలి అవుతున్నారు. దర్యాప్తు సంస్థల అధికారులం అంటూ ఫేక్ కాల్స్ వస్తే భయపడిపోతున్నారు. అప్పులు చేసి మరీ కోట్లాది రూపాయలు ఇచ్చేస్తున్నారు. అలాగే ఓటీపీల ద్వారా జరిగే సైబర్ మోసాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటి విషయాల్లో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది." అని సీఎం వివరించారు.

ఆర్టీజీఎస్ డేటానే అన్నింటికీ మూలం

"వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఇప్పటికే అందుబాటులో ఉన్న సేవలతో పాటు... మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయి. అన్ని రకాల సర్టిఫికెట్లు ఆన్ లైన్ లో తీసుకోవడమే కాకుండా.. ఎప్పుడు కావాలంటే అప్పుడు వాటిని డౌన్ లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పించబోతున్నాం. టెక్నాలజీ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నాం. అయితే ఇక్కడితో ఆగిపోకూడదు. టెక్నాలజీని ప్రజలకు చేరువ చేయడం ఎంత ముఖ్యమో.. వారికి అర్థమయ్యేలా చెప్పడం కూడా అంతే ముఖ్యం. వాటిని ఎలా ఉపయోగించాలో విడమరిచి చెప్పాలి. అవసరమైతే.. వాట్సాప్ గవర్నెన్స్ సేవలతో పాటు.. టెక్నాలజీ ద్వారా ప్రభుత్వం అందించే ఇతర సేవలను ఎలా వినియోగించుకోవాలనే అంశాన్ని వివరిస్తూ చిన్న చిన్న వీడియోలు చేయాలి. వాట్సాప్ గవర్నెన్స్ సేవలు వినియోగించుకుంటున్న వారికి ఏమైనా సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయా..? ఎదురైతే.. వాటి వివరాలు.. వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యల పైనా.. నిరంతరం పని చేస్తూనే ఉండాలి. వాట్సాప్ గవర్నెన్స్ యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలి. బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా అన్ని శాఖలకు చెందిన రికార్డులను డిజిటలైజ్ చేయాలి. ఏ శాఖకు ఆ శాఖ విడివిడిగా కాకుండా.. డిజిటలైజేషన్.. డేటా సేకరణ, డేటా అప్డేషన్ వంటి వాటి విషయాల్లో అన్ని శాఖలకు ఒకే రకమైన విధానం ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఆర్టీజీఎస్ డేటానే అన్ని శాఖలకు ప్రామాణికంగా ఉండాలి. టెక్నాలజీ పరంగా జరుగుతున్న మార్పులను.. అమలు చేయాల్సిన అంశాలను ఆయా శాఖల్లో వివరించేందుకు ప్రత్యేకంగా ఓ అధికారిని నియమించే విధంగా ఆలోచన చేయాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

డ్రోన్ సిటీ అభివృద్ధిపై దృష్టి

"ఓర్వకల్లులో డ్రోన్ సిటీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. డ్రోన్ సిటీకి ప్రముఖ కంపెనీలు.. బహుళ జాతి సంస్థలు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోండి. డ్రోన్ సిటీలో ప్రభుత్వం ఇచ్చే వసతులను.. డ్రోన్ సిటీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించండి. డ్రోన్ సిటీలో పెట్టుబడులు పెట్టేలా డిఫెన్స్ కంపెనీలను ఒప్పించగలిగితే.. ఎక్కువ పెట్టుబడులు వస్తాయి. అధికారులు ఆ దిశగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది" అని సీఎం వివరించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జలవివాదంపై కేంద్రం చొరవ

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదనలతో గోదావరి జలాలపై రచ్చ సాగుతోంది. ఈ క్రమంలో కేంద్రం ఈ భేటీ ఏర్పాటుచేయడం గమనార్హం. అయితే రేవంత్ ఢిల్లీ వెళతారా లేదా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఇకపోతే ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం దిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆయన అక్కడికి చేరుకోనున్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నారు. ఈనెల 17న రాత్రి 9 గంటలకు తిరిగి విజయవాడకు చంద్రబాబు చేరుకోనున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజులు ఢిల్లీలో పర్యటించనున్నారు. మంగళ, బుధవారాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ- కానున్నారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించనున్నారు. మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్‌లో చంద్రబాబు పాల్గొననున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించ నున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు చేయనున్నారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం 4.30కు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించనున్నారు. బుధవారం కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. నార్త్ బ్లాక్‌లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ- కానున్నారు. ఎల్లుండి సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్‌కు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 8 మంది మంత్రులు, అధికారుల బృందం ఈ నెల 26న సింగపూర్ పర్యటనకు వెళ్లనుంది. ఈనెల 30వ తేదీ వరకు ఈ బృందం సింగపూర్ లో పర్యటించనుంది. మంత్రులు లోకేశ్,నారాయణ,టీ-బీ భరత్, ఐఏఎస్ అధికారులు కాటంనేని భాస్కర్, ఎన్. యువరాజ్,కార్తికేయ మిశ్రా,కె. కన్నబాబు,సాయికాంత్ వర్మ ఈ బృందంలో ఉంటారు. పర్యటన ప్రధాన అజెండా రాజధాని నిర్మాణానికి సంబంధించిన అంశాలను అధ్యయనం చేయడమేనని సమాచారం. సింగపూర్ నగర ప్రణాళిక, నగర సుందరీకరణ, ఉద్యానవనాలు, ఓడరేవులు, మౌలిక వసతుల కల్పన, భవిష్యత్తు సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి విషయాలను బృందం అధ్యయనం చేయనుంది.

# రేషన్ కార్డు పేదవాడి ఆకలి తీర్చే ఆయుధం

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు అన్నారు. ఆకలి తీర్చే ఆయుధమని తెలిపారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు- వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ చరిత్ర అని కొనియాడారు. జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతుకు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. . నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగు తున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేశామని.. రేషన్ దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని.. వ్యవసాయం దండగ కాదు.. పండగలా చేశామన్నారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మశాంతిస్తుందని ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం సహాయక సంఘాలను పట్టించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అప్పగించాం. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మూడు అగుడుల వ్యక్తి నన్ను అడ్డుకుంటానని అంటున్నాడు. గ్లాసులో సోడా పోసినంత ఈజీ కాదు.. గోదావరి నీళ్లు తేవడం. ఒక్కసారి అడ్డుకుని చూడు, మా దామన్న చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ తదతరులు పాల్గొన్నారు.

## విద్వేష పూరిత ప్రసంగాల కట్టడికి చర్యలు -కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,**జులై 14 (రిపబ్లిక్ న్యూస్)**

విద్వేషపూరిత ప్రసంగాల కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా చూడాలని కూడా స్పష్టం చేసింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగకుండా.. విద్వేషపూరిత ప్రసంగాలను నిలువరించే మార్గాలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు కోరింది. వాక్ స్వాతంత్ర్య విలువను పౌరులు తెలుసుకోవాలని, ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ శర్మిష్ఠా పనోలీపై ఫిర్యాదు చేసిన వజహత్ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. విద్వేష ప్రసంగాలు చేసే వారికి అవి ఎంత అసభ్యకరంగా, అనుచితంగా ఉంటున్నాయో ఎందుకు అర్థం కావట్లేదని పేర్కొంది. ఇలాంటి వ్యాఖ్యలను షేర్ చేయకుండా కొన్ని కట్టడి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపింది.. ప్రజలు కూడా ఇలాంటి వాటిని షేర్ చేయకుండా సంయమనం పాటించాలని తెలిపింది. మేం ఇక్కడ సెన్సార్‌షిప్ గురించి మాట్లాడట్లేదు. కానీ, ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. సామాజిక మాధ్యమాల్లో ఈ విభజన ధోరణిని అడ్డుకోవాల్సిందేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇలాంటి కేసుల్లో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు. కానీ, భావ ప్రకటనా స్వేచ్ఛపై బాధ్యతాయుత ఆంక్షలు సరైనవే. వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ విలువలను ప్రజలు అర్థం చేసుకోవాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

# గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

న్యూఢిల్లీ,**జులై 14 (రిపబ్లిక్ న్యూస్)**

టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఇవాళ రెండు రాష్ట్రాలకు గవర్నర్ లను, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్‌ను నియమించారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు, హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాలను కేంద్రం నియమించింది. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది.

విజయనగరానికి చెందిన అశోక్ గజపతి రాజు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకుడు మరియు పొలిట్ బ్యూరో సభ్యుడు. గతంలో ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. రాజకీయంలో నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న ఆయన, విజయనగరం రాజవంశానికి చెందిన ప్రముఖ వ్యక్తి. ఆయన గోవా గవర్నర్‌గా నియమితులవడంపై టీడీపీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇక, హర్యానా గవర్నర్‌గా ఇప్పటివరకు బండారు దత్తాత్రేయ సేవలందిస్తూ వచ్చారు. ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్‌ను కేంద్రం నియమించింది. విద్యారంగంలో ప్రముఖుడైన ఘోష్, ఈ కీలక పదవిని చేపట్టనున్నారు. అలాగే, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తా నియమితులయ్యారు.

తెలుగు రాష్ట్రాల నుంచి గవర్నర్‌లుగా పనిచేసిన వారి సంఖ్య గణనీయంగా ఉంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల్లో 20 మంది తెలుగు వారు గవర్నర్‌లుగా సేవలందించారు. వీరిలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన ప్రముఖులు కూడా ఉన్నారు.

# సాక్ష్యంగా ఫోన్ రికార్డింగులు

- **భార్య ఫోన్ సీక్రెట్ రికార్డింగ్.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**
- **రికార్డింగులు సాక్ష్యంగా పరిగణించవచ్చని తెలిపిన సుప్రీం**

న్యూఢిల్లీ,**జులై 14 (రిపబ్లిక్ న్యూస్)**

భార్యాభర్తల మధ్య వివాహ బంధం ఎలా ఉందో భాగస్వామి ఫోన్ సీక్రెట్ రికార్డింగ్ లు స్పష్టం చేస్తాయని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పంజాబ్‌లోని బఠిండాకు చెందిన ఒక వ్యక్తి తన భార్య నుంచి విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించడంతో అత్యున్నత న్యాయస్థానం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.ఇలాంటి కేసుల్లో భాగస్వామి ఫోన్ రికార్డింగ్ లను సాక్ష్యంగా పరిగణించవచ్చని సుప్రీంకోర్టు వెల్లడించింది. వారి మధ్య వివాహ బంధం బలంగా లేదనే విషయాన్ని ఆ రికార్డింగ్ లు స్పష్టం చేస్తాయని అభిప్రాయపడింది. ఈ వ్యవహారంపై అంతకుముందు పంజాబ్, హర్యానా హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పక్కన పెట్టింది.బఠిండాకు చెందిన ఒక వ్యక్తి తన భార్య తన పట్ల క్రూరంగా ప్రవర్తిస్తోందని ఆరోపిస్తూ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. అందుకు సాక్ష్యంగా వారి మధ్య జరిగిన ఫోన్ సంభాషణ రికార్డింగులను సమర్పించారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న ఫ్యామిలీ కోర్టు విడాకుల కేసు విచారణను ప్రారంభించింది. దీనిని ఆమె పంజాబ్ హర్యానా హైకోర్టులో సవాల్ చేసింది.తనకు తెలియకుండా, తన సమ్మతి లేకుండానే రికార్డింగ్ చేశాడని, వాటిని సాక్ష్యంగా పరిగణిస్తే తన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినట్లే అవుతుందని భార్య హైకోర్టుకు తెలిపింది. విచారణ అనంతరం హైకోర్టులో ఆమెకు ఊరట దక్కింది. ఫ్యామిలీ కోర్టు ఉత్తర్వులను పక్కన పెట్టింది. దీంతో ఆ భర్త సుప్రీంకోర్టును ఆశ్రయించారు.భార్యాభర్తల మధ్య సంభాషణకు సంబంధించిన రికార్డింగ్ లను సాక్ష్యాలుగా పరిగణిస్తే వైవాహిక బంధాలు ప్రమాదంలో పడతాయని కొందరు చెబుతున్నారని, కానీ భాగస్వాములు ఒకరిపై మరొకరు నిఘా పెట్టే పరిస్థితి వచ్చిందంటే వారి వైవాహిక బంధం ఎంతగా బీటలు వారిందో అర్థం చేసుకోవచ్చునని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పరస్పరం విశ్వాసం లేదని అర్థమవుతోందని, అలాంటి వాటిని సాక్ష్యాలుగా పరిగణించవచ్చునని తెలిపింది. హైకోర్టు ఉత్తర్వులను కొట్టేసిన సుప్రీంకోర్టు, ఫ్యామిలీ కోర్టులో విచారణ కొనసాగించవచ్చునని తెలిపింది.

# తెలంగాణ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్

న్యూఢిల్లీ,**జులై 14 (రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నియమితులయ్యారు. పలువురు ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల బదిలీలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సులను రాష్ట్రపతి ఆమోదించడంతో కేంద్ర న్యాయశాఖ బదిలీ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ తెలంగాణ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఝార?ండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఎం. ఎస్. రామచంద్రరావును త్రిపుర హైకోర్టుకు, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ కే. ఆర్. శ్రీరామ్‌ను రాజస్థాన్‌కు, రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ మణింద్ర మోహన్ శ్రీవాస్తవను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేశారు. మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ బట్టు దేవానంద్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఆయన గతంలోనూ ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు.

# భారత్ నెట్ తో ఫైబర్ నెట్ అనుసంధానం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు, విద్యార్థులకు, ప్రభుత్వ విభాగాలకు ఉపయోగపడాల్సిన వ్యవస్థను గత ప్రభుత్వం రాజకీయ అవసరాల కోసం వాడుకుందని... దీంతో ఫైబర్ నెట్ ప్రాజెక్టు లక్ష్యం దెబ్బతిందని సీఎం అన్నారు. 2019లో 8.70 లక్షల కనెన్షన్‌లు ఉండగా... వైసీపీ ప్రభుత్వంలో వాటి సంఖ్య 4.50 లక్షలకు పడిపోవడమే ఇందుకు నిదర్శనం అని గుర్తు చేశారు.

"నాడు కేవలం 130 మంది ఉద్యోగులతో సంస్థను అద్భుతంగా నడిపాం... 8 లక్షలకు పైగా కనెక్షన్లు ఇచ్చాం...కానీ వైసీపీ ప్రభుత్వం తన పార్టీ కార్యకర్తలకు ఉద్యోగుల కోసం సంస్థలో లేని పోస్టులు సృష్టించింది. 130 మంది ఉద్యోగులను 1,350కి పెంచి దోచుకుంది. ప్రభుత్వ వ్యవస్థల్లో వందల, వేల మందిని నియమించి... పార్టీ కోసం పని చేయించుకునే కొత్త తరహా అవినీతికి గత ప్రభుత్వం పాల్పడింది. ఫైబర్ నెట్‌లో సొంత వాళ్లను నియమించి పార్టీ కోసం పని చేయించుకున్నారు. దీనికి కారణమైన వారిని గుర్తించాలి. నాటి నియామకాలపై విచారణ జరిపి... అన్ని వివరాలు వెలుగులోకి తీసుకురావాలి. ఇదే సమయంలో నాటి తప్పులను సరిదిద్ది భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి" అని సీఎం అన్నారు. ప్రస్తుతం 4,53,525 వరకు ఉన్న కనెక్షన్లను... తిరిగి 8 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 78,355 కి.మీ. మేర ఫైబర్ నెట్ విస్తరించగా, మొత్తం 2 లక్షల కి.మీ. మేర ఫైబర్ నెట్ లైన్ వేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఫైబర్ నెట్ విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా ముందుంది. ఆంధ్రప్రదేశ్ తర్వాత స్థానంలో మహారాష్ట్ర 50,481 కి.మీ., తమిళనాడు 49,616 కి.మీ., గుజరాత్ 35,246 కి.మీ., తెలంగాణ 29,143 కి.మీ. మేర ఫైబర్ నెట్ కలిగి ఉన్నాయి.

# ర్యాంకర్లను సన్మానించిన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)

కంచుమర్తి ప్రణీత్ 311వ ర్యాంక్ సాధించారు.ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆధ్వర్యంలో ఉండవల్లిలోని తన నివాసంలో ఈ విద్యార్థులను కలిసిన మంత్రి నారా లోకేశ్, వారి ప్రతిభకు ముగ్ధులైనట్లు తెలిపారు. "తమ కృషి, పట్టుదలతో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ఈ విద్యార్థులు రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు" అని సోషల్ మీడియా వేదికగా ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాధనను కొనియాడిన మంత్రి, రాష్ట్రంలోని ఇతర విద్యార్థులకు వారు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

# మద్దూరు గ్రామంలో ఇంటింటికి సుపరిపాలన-సుపరిపాలనలో తొలి అడుగు అని ముందడుగు వేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య

**పాములపాడు జులై 14 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, మద్దూరు గ్రామంలో సుపరిపాలనలో–తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ఎమ్మెల్యే గిత్త.జయసూర్య అధికారులు, నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ గడిచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు రానున్న కాలంలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకి అన్నదాత సుఖీభవ, ప్రభుత్వం అమలు చేయబోయే ఇతర సంక్షేమ కార్యక్రమాలపై ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ప్రజలకు అవగాహన కల్పించారు.



ఈ సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, ఎస్ఐ- కే.సురేష్ బాబు, డిప్యూటీ తహసిల్దార్-పఠాన్ బాబు, ఆర్ఐ-డి.ఖాజాబీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు- మాండ్ర.సురేంద్ర నాథ్ రెడ్డి, మండల కన్వీనర్ జి. రవీంద్రారెడ్డి, మండల నాయకులు మద్దూరు తిమ్మారెడ్డి, వాడాల జనార్ధన్ రెడ్డి, ఎర్రగూడూరు హరినాధ రెడ్డి, వేంపెంట కంభం. మోహన్ గౌడ్, లక్ష్మీకాంతరెడ్డి, ఆదిరెడ్డి,పాములపాడు గోవిందు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ- మద్దిలేటి, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ- రవీంద్ర, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మద్దూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలక చైర్మన్ గా

# వాడాల జనార్ధన్ రెడ్డి, ఇతర సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో అతిథులుగా పాల్గొన్న మాండ్ర. శివానందరెడ్డి,గిత్త.జయసూర్య

**పాములపాడు జూలై 14 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, మద్దూరు గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము యొక్క పాలకవర్గ చైర్మన్–వాడాల కామిరెడ్డి.జనార్ధన్ రెడ్డి, మరియు సభ్యులు వీర.కృష్ణుడు, బసిరెడ్డి.అరుణమ్మ, సభ్యుల ప్రమాణా స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథులుగా నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర.శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లు పాల్గొన్నారు.అనంతరం మద్దూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మేనేజర్ (సీఈవో) ముర్తుజావలి నూతన పాలకమండలి చైర్మన్ , ఇతర సభ్యులకు డిక్లరేషన్ ఫారం అందించి, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర. శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ల మరియు అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నంద్యాల



పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మాండ్ర.శివనందరెడ్డి లు మరియు ఇతర వక్తలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సహకారంతో నిర్ణయించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము చైర్మన్ మరియు మెంబర్లుగా నియామకమైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక శుభాకాంక్షలు,అభినందనలు తెలిపారు.
ఈ మద్దూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలక చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో కార్యక్రమంలో తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, ఎస్ఐ- కే.సురేష్ బాబు, డిప్యూటీ తహసిల్దార్-పఠాన్ బాబు, ఆర్ఐ-డి.ఖాజాబీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు- మాండ్ర.సురేంద్ర నాథ్ రెడ్డి, మండల కన్వీనర్ జి. రవీంద్రారెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, రమేష్ రెడ్డి, మండల నాయకులు మద్దూరు తిమ్మారెడ్డి, ఎర్రగూడూరు మంజుల.నాగార్జున, వేంపెంట కంభం. మోహన్ గౌడ్, లక్ష్మీకాంతరెడ్డి, ఆదిరెడ్డి,పాములపాడు గోవిందు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ-మద్దిలేటి, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ- రవీంద్ర, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పాణ్యం నియోజకవర్గంలోని కొండజూటూరు గ్రామంలో

# డోర్ టు డోర్ పర్యటించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**పాణ్యం, ప్రతినిధి జులై,14( ప్రజారిపబ్లిక్ న్యూస్ )**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సం సకాలంలో అభివృద్ధి దిశగా తొలి అడుగు ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చుకునే మంచి ప్రభుత్వం %NDA% ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్ కేంద్ర ప్రభుత్వం సహకారం తో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం సమపాళ్ళలో చేస్తు ,పెన్షన్లు 3000 రూపాయల నుండి నుండి 4000, రూపాయల వరకు పెంచడం జరిగింది. అదేవిధంగావికలాంగులకు 3000 రూపాయల నుండి నుండి 6000, రూపాయల వరకు , మరియు జబ్బు పడిన వారికి 10000, మంచానికి పరిమితం అయిన వారికి 15000రూపాయలు, అన్నా క్యాంటీన్ లు, డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటనతో నిరుద్యోగులకు పరీక్షలు నిర్వహించి టీచర్ల నియామకానికి సర్వస్వం సిద్ధం చేసిన ప్రభుత్వం. నిరుద్యోగులకు మేలుచేసే ప్రభుత్వం ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లను, తల్లికి వందనం ద్వారా ఎంత మంది బిడ్డలు వున్నా విద్యార్థిని విద్యార్థుల అందరికీ సహాయం అందించిన ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట తూచా తప్పకుండా తెలుగుదేశం పార్టీ అమలు చేసింది.. ఆగస్టు నెల 15 వ తేదీ నుంచి మహిళలకు
ఉచితంగా బస్సు ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలను



అమలు చేయడం రాజధాని అమరావతి అభివృద్ధి, పోలవరం నీటి పారుదల ప్రాజెక్టులు, పారిశ్రామిక అభివృద్ధి పాడైపోయిన రోడ్లను వేసి, ఇంకా ఇచ్చిన హామీలు కాకుండా ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అలాగే నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు రాష్ట్ర అభివృద్ధి కొరకు శక్తి మేరకు పని ఇస్తున్నారని పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కొండజూటూరు గ్రామంలో ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ మహిళలను, అలాగే వృద్ధాప్యనులను, పురుషులను, ప్రభుత్వము అందించే సహాయము అందుతున్నావా లేవని అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రజలు కూడా స్పందిస్తూ ఎమ్మెల్యే ఎంతో ఆనందంగా ఉత్సాహంగా సమాధానం ఇచ్చారు ప్రజలు చాలా తృప్తిగా ఉన్నారు ఇంకా మీకు ఏమైనా అనారోగ్య సమస్యలు, ఇతర సమస్యలు ఉంటే అన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయం అందిస్తానని ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండజూటూరు మాజీ సర్పంచ్, నీటి సంఘం అధ్యక్షులు సిద్ధం గంగా నారాయణ, తెలుగుదేశం పార్టీ పాణ్యం మండలం అధ్యక్షుడు జయరామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొణిదేడు పుల్లారెడ్డి, బలపనూరు శివశంకర్ రెడ్డి, నెరవాడ గ్రామం అమరసింహారెడ్డి, న్యాయవాది డా.జి .బాలస్వామి, గోరుకొల్లు రవి, పాణ్యం ఎం.పీ.టీ.సీ సభ్యులు రంగారమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లెల్ల యాకోబు, మాజీ సర్పంచ్ పరంగి శాంతప్ప, ఉప్పరి పుల్లయ్య, వినోద్ కుమార్ (ఈసాక్) గుద్దేటి రామయ్య, గుద్దేటి భోగేశ్వరుడు, చౌరప్ప, కేసన్న, పుల్లయ్య, మహేష్ గౌడ్, ఒడ్డుగండ్ల మోహన్, ఉప్పరి చిన్న పుల్లయ్య, గుర్రం ఎలీషా,గ్రామంలోని ప్రజలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే వెంట పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల సహాయ పరికారులకు గుర్తింపు క్యాంపు



**కర్నూలు ప్రతినిధి జులై 14 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు నగరంలోగుత్తి పెట్రోల్ బంకు దగ్గర విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశం నందు గత నెల 26వ తారీకు నుండి నంద్యాల జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో విభిన్న ప్రతిభావంతుల సహాయ పరికరాల గుర్తింపు క్యాంపు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు విభిన్న ప్రతిభావంతుల ఆశాజ్యోతి అయినటువంటి నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక చొరవతో ఈ క్యాంప్ నిర్వహిస్తున్నారు ఈ క్యాంపులో విభిన్న ప్రతిభావంతులకు బ్యాటరీ సైకిల్, ట్రై సైకిల్, బ్లైండ్ స్టిక్స్, వీల్ చైర్స్, లిమ్స్ మరియు ఇతర సహాయ పరికరాలు దరఖాస్తు చేసుకోవడం జరుగుతుంది మీరందరూ సదరం సర్టిఫికెట్ ఆధార్ కార్డు రేషన్ కార్డు యు ఐ డి కార్డు రెండు ఫోటోలు తప్పనిసరి తీసుకురావాలి వయోవృద్ధులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆడియో గ్రామ్ సర్టిఫికేట్, రెండు ఫోటోలు తప్పనిసరి తీసుకొని రావలెను ఇవి ఉన్నవారు క్యాంప్ వచ్చినట్లయితే మీకు కావాల్సిన సహాయ పరికరాలు గుర్తించి మరో క్యాంపులో మీకు సహాయ పరికరాలు మన యువ నాయకురాలు పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ విభిన్న ప్రతిభావంతుల కష్టసుఖాలు తెలిసిన మహోన్నత వ్యక్తి బైరెడ్డి శబరిమ పిలుపునిచ్చారని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ఎల్లప్ప నేడు ప్రకటనలో తెలిపారు . డాక్టర్ బైరెడ్డి శబరి దళనాయకుడు తడకనపల్లె లాలు యువజన నాయకుడు పెద్దపాడు చంద్రశేఖర్ బైరెడ్డి కుటుంబ సభ్యుల వీర అభిమాని చంద్రశేఖర అప్ప మొదలగు వారు పాల్గొన్నారు.

## అటెండర్ ఉద్యోగాల పేరుతో మోసం చేశారని

# ఫార్మసిస్ట్ శారదపై ఆరోపణ

### ఆరోపణలపై స్పందన వేదికలో బాధితుల ఫిర్యాదు

**కర్నూలు ప్రతినిధి జులై 14 (రిపబ్లిక్ న్యూస్)**
లచ్చేసమ్మ, ఇమ్రాన్ అనే ఇద్దరు బాధితులు స్పందన వేదికలో ఫిర్యాదు చేస్తూ “జిజిహెచ్‌లో అటెండర్ పోస్టులు ఇప్పిస్తానంటూ ఫార్మసిస్ట్ శారద మా వద్ద రూ.2 లక్షలు తీసుకుని నేటి వరకు మోసం చేస్తూ కాలయాపన చేస్తోంది” అని పేర్కొన్నారు.ఫార్మసిస్ట్‌గా 2019లో జిజిహెచ్‌లో టీబీ వార్డులో పనిచేసిన శారద అనే మహిళ ప్రభుత్వ ఉద్యోగిగా పని చేస్తూ, “స్పందన” అనే పేరుతో ఓ ఎన్జీవో నడుపుతున్నట్లు తెలిపినట్టు పేర్కొన్నారు.ఈ కారణాల వల్ల పరిచయమైన బాధితులు ం ఆమె చెప్పిన మాటల నమ్మకంతో తన ఖాతాలోకి రెండు లక్షలు ట్రాన్స్‌ఫర్ చేశారని వెల్లడించారు.“డీఎంహెచ్ఓ నాకు బాగా పరిచయం ఉంది, ఖచ్చితంగా మీకు అటెండర్ పోస్టులు ఇప్పిస్తాను” అని ముందుగా హామీ ఇచ్చిన



శారద, తర్వాత అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇప్పుడే వస్తుందని, మరోసారి మాట్లాడానని ఇలా కాలయాపన చేస్తూ, ఫోన్‌ను కూడా బ్లాక్ చేయడంతో మేము మోసపోయామని గ్రహించాము” అని వారు తెలిపారు.

**ఇదే తరహా మోసాలు మరికొందరితో కూడా జరిగాయని అనుమానం**

పోస్టుల పేరుతో ఇలా చాలామందిని మోసం చేసినట్టు తమకు సమాచారం ఉందని, ఇటువంటి ప్రభుత్వ ఉద్యోగి ప్రవర్తనపై వెంటనే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారూ.

# అంతర్జాతీయప్రమాణాలతో విశాఖ పోర్ట్ : కేంద్రమంత్రి

**విశాఖపట్నం,జులై 14 (రిపబ్లిక్ న్యూస్):** ప్రపంచంలోని 20 అద్భుత నౌకాశ్రయాలలో విశాఖపట్నం పోర్ట్ ఒకటని కేంద్ర షిప్పింగ్ మంత్రి సోనోవాల్ చెప్పారు. విశాఖకు వచ్చిన ఆయన సోమవారం 320 కోట్ల రూపాయలతో చేసిన పోర్ట్ ఆధునీకరణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కేంద్ర మంత్రి బిమ్స్ టెక్ పేరుతో మ్యారి టైం కాంక్లేవ్ నిర్వహించారు. ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన నిపుణులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సదస్సులో అంతర్జాతీయ వాటర్ వేస్, మారి–టైమ్ ట్రేడ్ కి సంబంధించి అర్థవంతమైన చర్చ జరిగింది. ఈ సందర్భంలో మారి –టైం ట్రాన్స్ పోర్ట్ అగ్రిమెంట్ జరిగింది. ఈ కాంక్లేవ్ కు ఆరు దేశాల నుండి 26 మంది సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ల గురించి చర్చించారు.

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన...

## ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూల్ ప్రతినిధి జులై 14 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలనలో సాగిస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు..కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామంలో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకోవడంతో పాటు ,



కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమం పథకాలను వివరించారు..ప్రభుత్వ పథకాలు అందని లబ్దిదారులకు అన్ని పథకాలు అందిస్తామని ఎంపీ తెలిపారు..ఈ కార్యక్రమంలో గ్రామం టిడిపి నాయకులు కృష్ణ యాదవ్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లకు

# నిధులు ఎక్కువగా విడుదల చేసి, ఆదుకోవాలి

## :-ప్రజా సంఘాల నాయకులు.

**పాములపాడు జూలై 14 రిపబ్లిక్ న్యూస్:-**
మండల కేంద్రమైన పాములపాడులోని, సేవా భారతి (వై ఆర్ డి ఎస్) కార్యాలయం దగ్గర ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వము ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్లకు నిధులు ఎక్కువగా విడుదల చేసి, ఆదుకోవాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు–కలబండి.అంకన్న, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు– ఎం.వెంకట రమేష్, బీసీ సంఘం నాయకుడు జి.సాయి కృష్ణ, వాల్మీకి సంఘం నాయకులు బి.స్వాములు, తిరుపతయ్య, మైనార్టీ సంఘం నాయకులు ఎస్. షేక్షాఅలి, సయ్యద్ బాషా, ఎస్ఎండి.రఫీక్, మాల మహానాడు నాయకులు మురహరి.రాజన్న, రైతు సంఘం నాయకులు అంబయ్య, ప్రసాద్, తదితర ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ



అధ్యక్షుడు కలబండి. అంకన్న, బీసీ సంఘం నాయకుడు జి.సాయి కృష్ణ, నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు ఏం.వెంకట రమేష్, వాల్మీకి సంఘం నాయకులు బి.స్వాములు, తిరుపతయ్య, మైనార్టీ సంఘం నాయకులు ఎస్.షేక్షాఅలీ, సయ్యద్ బాషా, ఎస్ఎండి.రఫిక్, మాల మహానాడు నాయకులు మురహరి.రాజన్న, రైతు సంఘం నాయకులు అంబయ్య, ప్రసాద్, ఇతర ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్, ఎస్సీ కార్పొరేషన్, మైనార్టీ కార్పొరేషన్, తదితర కార్పొరేషన్లకు ఎక్కువగా నిధులు కేటాయించి, సబ్సిడీ లోన్లు అర్హత ఉన్న వాళ్ళందరికీ ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఈ లోన్స్ మంజూరు చేయడంలో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా ఇవ్వాలన్నారు. కుల వృత్తులు చేసే వారికి సంబంధించిన వస్తువులు(పరికరాలు) ఉచితంగా ఇవ్వాలని, అన్ని వర్గాలకు 50 సంవత్సరాలకే పింఛన్లు మంజూరు చేయాలని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో కేవలము వితంతువులకు మాత్రమే కొత్త పెన్షన్ లు మంజూరు చేశారు కానీ, వారికి ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదన్నారు. అన్ని అర్హతలు కలిగిన దివ్యాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేనేత కార్మికులకు, కల్లుగీత కార్మికులకు, ఇంకా మిగతా వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయాలన్నారు. నిరుద్యోగులకు, ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మరియు ప్రతి మండల కేంద్రంలో స్వయం ఉపాధి శిక్షణలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇంటి స్థలాలు,ఇండ్లు లేని పేదలకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు ఇంటి స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.

# వేంపెంటలో సుపరిపాలనలో- తొలి అడుగు ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించిన మాజీ గ్రామ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ

**పాములపాడు జులై 14 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ %ఽ% విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో-తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు ఆదేశాల మేరకుకూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలు ఇచ్చి, ప్రచారం చేయడం జరిగింది.ఆమె ఇప్పటివరకు అమలైన పథకాలు లబ్ధిదారులకు అందాయా, లేదా అనేది ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్- టేకూరి.రామసుబ్బమ్మ మాట్లాడుతూ గడిచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి 15,000/- మరియు 3,000/- వేలు ఉన్న పింఛన్ ని 4,000/- వేలు సంక్షేమ కార్యక్రమాలు అన్నీ అందుతున్నాయా? లేదా? అని ఆరా









తీశారు. రానున్న కాలంలో ఆగస్టు-15వ తేది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకి అన్నదాత సుఖీభవ అమలు చేయబోయే సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎంపీటీసీ నాగలక్ష్మమ్మ, మాజీ సర్పంచ్ జంబి.రత్నమ్మ,మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజ్,నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్(డీసీ)ఆల్ఫ్రెడ్,మాజీ ఎంపీటీసీ శివకుమార్,స్కూల్ చైర్మన్ సురేష్,బొమ్మ రాజేష్,బోనపల్లె వినయ్,చిన్నస్వామి ఆచారి,రత్నాకర్,వేమా రెడ్డి,రమేష్ రెడ్డి,బోనాల భాస్కర్,ముద్దపాటి ప్రసాద్,సిరిగిరి ప్రసాద్, నాగరాజు,గాండ్ల భాస్కర్, రాముడు,సుబ్బారావు, జీవన్న,తాటిపాటి నాయుడు,చిన్న హుస్సనయ్య, నాగేశ్వర నాయక్,మొగిలి శ్రీను,అయ్యన్న, జయన్న,చంద్రబాబు, విశ్వనాధం,పెద్ద రాజయ్య, మద్దూరు ప్రసాద్,సుంకన్న, దార ప్రసన్న,దార ఆంథోనీ,కిరణ్,రమేష్,శ్రీకాంత్,జనసేన శేషు,చంటి,హుస్సేన్సా, దాసు, నాగరాజు,చిరంజీవి నాయక్,శ్రీను,మాడుగుల నవీన్, స్వాములు,సింగారం రామయ్య, దార శేఖర్,శ్రీధర్, యోసేపు, శీలం వెంకటేశ్వర్లు,మరియు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవ్ టీజింగ్ చేస్తున్న 20 మంది విద్యార్థులను పట్టుకున్న టూ టౌన్ సిఐ జి.వి నాగరాజు రావ్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 14):**
కర్నూల్ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీసు విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ,కర్నూల్ టౌన్ %DSP% జే.బాబు ప్రసాద్ ఉత్తర్వులపై , కర్నూల్ టూ టౌన్ సి.ఐ. జీవి నాగరాజా రావ్ ,కర్నూల్ టూ టౌన్ పోలీసు స్టేషన్ ఎస్సై బి సతీష్ కుమార్ మరియు ఎస్సై బి. మల్లికార్జున మరియు కర్నూల్ టూ టౌన్ పోలీసు స్టేషన్ సిబ్బంది అందరూ కలిసి, కర్నూల్ టౌన్ పరిది లోని , అబ్దుల్ల ఖాన్ ఎస్టేట్ వద్ద గల సోమ



ఆర్కేడ్ లో గల నారాయణ జూనియర్ కాలేజి వద్ద కె.వి.ఆర్ కాలేజీ ముందర, మౌర్య ఇన్ సర్కిల్ నందు గల శ్రీ చైతన్య కాలేజీ వద్ద యువతను ఈవ్ టీజింగ్ ను అరికట్టడం లో బాంగా , పోలీసు సిబ్బంది ని ఆయా కాలేజీల వద్ద మారు వేషం లో ఉంచి ఈవ్ టీజింగ్ చేస్తున్న సుమారు 20 మంది విద్యార్థులను అక్కడే పట్టుకొని, సదరు విషయం వారి తల్లిదండ్రులకు తెలిపి, విద్యార్థుల తల్లిదండ్రులను పోలీసు స్టేషన్ కు పిలిపించుకొని, పిల్లలకు మరియు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, ఇకపై తమ పిల్లలు ఏమి ఈవ్ టీజింగ్ పాల్పడితే తప్పనిసరిగా క్రిమినల్ కేసులు పెడతామని వారిని హెచ్చరించారు ఇక పై ప్రతి కాలేజీల వద్ద పోలీసు సిబ్బందిని మారువేశాలలో ఉంచుతామని ఎవరైనా ఈవ్ టీజింగ్ కు పాల్పడిన యెడల విద్యార్థులపైన క్రిమినల్ కేసులు అవుతాయి అని కౌన్సిలింగ్ చేసి పంపడమైనది. తమ పిల్లలు ఈ టీచింగ్ కు పాల్పడకుండగా వారి తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని పిల్లలు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరపకూడదని సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా వారి తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు

# విద్యార్థికి గొంతుపై బెత్తం పెట్టిన కరస్పాండెంట్...

## ఆగ్రహం లో తల్లిదండ్రులు

**అవుకు జులై 15 (రిపబ్లిక్ న్యూస్):** విద్యార్థికి కరస్పాండెంట్ ఇచ్చిన పనిష్మెంట్ తల్లిదండ్రులో తీవ్ర ఆగ్రహానికి గురి చేసింది. అవుకు పట్టణంలో మదర్ మోడల్ స్కూల్ లో ఎనిమిదో తరగతి చదువుతున్న కార్తీక్ అనే విద్యార్థి తన తోటి విద్యార్థితో మాట్లాడినందుకు ఆ స్కూల్ కరెస్పాండ్ విద్యార్థిని అరగంట సేపు మోకాలు మీద కూర్చోబెట్టి చేతులు పైకి పెట్టించి కూర్చోబెట్టాడు. విద్యార్థి సార్ చేతిలో నొప్పి పడుతున్నాయని అన్న కూడా కనికరం లేకుండా బెత్తంతో విద్యార్థి కొట్టి గొంతు పయి కట్టే పెట్టి నొక్కి తీవ్ర ఇబ్బందుల గురిచేసాడు. అంతేకాకుండా విద్యార్థినీ అనేక పదాలతో దుర్భాషలాడటం కాకుండా విద్యార్థిని జుట్టు పట్టి గట్టిగా పైకి లాగడంతో విద్యార్థి ఇంటికి వెళ్లిన తర్వాత నాకు తల బాగా నోస్తుంది అనడంతో ఎందుకు నొస్తుంది ఏం జరిగింది అని ప్రశ్నించడంతో జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేశారు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహానికి గురై మీడియాను ఆశ్రయించి జరిగిన విషయాన్ని తెలియజేశారు. అదేవిధంగా కరెస్పాండెంట్ అయితే ఇష్టం వచ్చినట్టు పిల్లలపై ఇలా వ్యవహరిస్తారా అని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు

# గుడిపాలా మండలంలో 'చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ" కార్యక్రమాన్ని ప్రారంభించిన వైస్సార్సీపీ నాయకులు




**గుడిపాలా మండలం 14 జులై ( రిపబ్లిక్ న్యూస్ ):**
ఈ రోజు చిత్తూరు నియోజకవర్గంలోని గుడిపాల మండలంలో చిత్తూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త ఎంసీ విజయానంద రెడ్డి గారి ఆధ్వర్యంలో అలానే చిత్తూరు మాజీ పార్లమెంట్ సభ్యులు రెడ్డప్ప గారి సమక్షంలో మరియు మండల నాయకుల సమక్షంలో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు..





# తిరుపతి రైల్వేస్టేషన్లో అగ్నిప్రమాదం

## లూప్ లైన్ లో ఉన్న రైళ్లలో ఒక్కసారిగా మంటలు రెండు బోగీలు దగ్ధం :భయాందోళనలకు గురైన ప్రయాణికులు



**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 14 జులై ( రిపబ్లిక్ న్యూస్ ):**
తిరుపతి రైల్వే స్టేషన్లో అగ్ని ప్రమాదం జరిగింది. స్టేషన్ లూప్ లైన్లో ఆగి ఉన్న రెండు ఎక్స్ప్రెస్ రైళ్లు.. రాయలసీమ, షిర్డీ ఎక్స్ప్రెస్లలో ఈ ప్రమాదం సంభవించింది. దీంతో రైల్వే స్టేషన్ అధికారులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక శకటాలతో వారు అక్కడికి చేరుకుని మంటలు ఆర్పారు. ఈ ప్రమాదంలో బోగి పూర్తిగా దగ్ధమైంది. రైల్వే స్టేషన్లో అగ్ని ప్రమాదం జరగడంతో.. ప్రయాణికులు భయాందోళనలకు



గురయ్యారు.మరోవైపు ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాల పై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అగ్నిప్రమాదం సంభవించగానే.. ఇంజిన్ నుంచి బోగీలను వేరు చేశారు. ఈ రెండు రైళ్లు రాత్రికి బయలుదేరాల్సి ఉంది. ఆ క్రమంలో వీటిని లూప్ లైన్లో ఉంచారు.

# ధర్మవరం చేనేత పట్టు చీరకు జాతీయ స్థాయి గుర్తింపు

### ఓ డి ఓ పి 2024 అవార్డును అందుకున్న మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

### చేనేత కార్మికులకు అభినందనలు తెలిపిన జిల్లా మంత్రులు, కలెక్టర్

**శ్రీ సత్య సాయి, పుట్టపర్తి, జులై 14 ( రిపబ్లిక్ న్యూస్ ):**
భారత దేశ సమృద్ధమైన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం చేనేత పట్టు చీర 2024 సంవత్సరానికి గానూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "ఒక జిల్లా ఒక ఉత్పత్తి" ( ఓ డి ఓ పి %-% ఒక జిల్లా ఒక ఉత్పత్తి ) కార్యక్రమం క్రింద ప్రతిష్టాత్మక జాతీయ అవార్డుకు ఎంపికైంది. ఈ గౌరవం ధర్మవరం పట్టు చీరల ప్రత్యేకతను, నైపుణ్య సంపదను దేశ వ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయంగా కూడా గుర్తింపుచేసే దిశగా కీలకంగా మారనుంది.ఈ సందర్భంగా సోమవారం న్యూ ఢిల్లీ భారత్ మండపంలో ఏర్పాటు చేసిన అవార్డు ప్రదానోత్సవంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్ చేతుల మీదుగా రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత పరిశ్రమల శాఖ మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సంయుక్తంగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ..ఈ అవార్డులు వాణిజ్య రంగానికే కాకుండా, స్థానిక పరిశ్రమలకు విశేష ప్రోత్సాహం



కలిగిస్తు న్నాయన్నారు. ఇది కేవలం హస్తకళల ప్రదర్శన మాత్రమే కాకుండా, భారతదేశ భవిష్యత్తుకు ఒక సాంస్కృతిక గుర్తింపుగా నిలుస్తుందన్నారు. ఈ అవార్డులు ఆంధ్రప్రదేశ్కు లభించినందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు అని మంత్రి తెలిపారు. ఈ ఏడాది ఓ డి ఓ పి అవార్డుకు ధర్మవరం చేనేత పట్టు చీరలతో పాటు, కాకినాడ జిల్లా పెద్దాపురం శిల్క్, బాపట్ల జిల్లా చీరాల శిల్క్ చీరలు, తిరుపతి జిల్లా వెంకటగిరి చీరలు కూడా ఎంపికయ్యాయి. ఈ ఎంపిక ద్వారా రాష్ట్రంలోని సంప్రదాయ హస్తకళలు మరియు చేనేత ఉత్పత్తుల విలువ మరింతగా పెరిగే అవకాశం కలుగుతుందన్నారు.రూ.35 కోట్లతో ధర్మవరం మెగా హ్యాండ్లూమ్స్ క్లస్టర్ ఏర్పాటుకు డెవలప్మెంట్ కమీషనర్ ఫర్ హ్యాండ్లూమ్స్, న్యూ ఢిల్లీ వారికి ప్రతిపాదనలు పంపించామని, త్వరలో ఇది ఏర్పాటు కానుందన్నారు.జిల్లా కలెక్టర్ ట్.ఎస్.చేతన్ మాట్లాడుతూ..ధర్మవరం చేనేత కార్మికుల నైపుణ్యానికి, పట్టుదలకు ఇది గౌరవ సూచికని, ఈ అవార్డు వల్ల ధర్మవరం చేనేత రంగానికి మరిన్ని కొత్త అవకాశాలు వస్తాయన్నారు. మార్కెట్, ఉపాధి అవకాశాలు మరింత పెరగడానికి, అంతర్జాతీయ గుర్తింపు సాధించే మార్గంలో ఇది ఒక మైలురాయి అవుతుందన్నారు.ధర్మవరం చేనేత పట్టు చీరలకు ఈ గౌరవం దక్కినందుకు జిల్లా ప్రజలకు, చేనేత కార్మికులకు మంత్రులు సవిత, సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్త, కేంద్ర సహాయ వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి జితిన్ ప్రసాద పాల్గొన్నారు.

# పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక (పోష్) చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి...

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ .వి .ఐఏఎస్

**అనంతపురం, కలెక్టరేట్ జూలై 14: ( రిపబ్లిక్ న్యూస్ ) :**
జిల్లాలో పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం - 2013 (పోష్)ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే చోట మహిళలపై లైంగిక వేధింపులు ( నివారణ నిషేధం మరియు దిద్దుబాటు) చట్టం- 2013 పై రూపొందించిన ప్రచార వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లో పని ప్రదేశాలలో ముఖ్యంగా వార్డు, గ్రామ, మండల, డివిజన్ సబ్, డివిజన్ మరియు జిల్లాస్థాయిలలోని అన్ని కార్యాలయాల్లోనూ ఈ చట్టంలోని సెక్షన్ - 4 ప్రకారం అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేసే దిశగా అవగాహన చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఏర్పాటు చేసిన కమిటీ వివరాలను ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వారికి సమర్పించాలని అలాగే ప్రతి కమిటీ సభ్యుల వివరాలను షి - బాక్స్ పోర్టల్ లో తప్పకుండా నమోదు చేయాలని జిల్లా అధికారులు వారి పరిధిలో ఉన్న అన్ని




ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకొని తనకు నివేదికను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పని ప్రదేశంలో మహిళల భద్రత కోసం మహిళలు ఎలాంటి దోపిడీకి గురి కాకుండా గౌరవంతో పనిచేయాలన్న సంకల్పంతో ప్రత్యేకంగా ఒక సమగ్ర చట్టాన్ని రూపొందించి అమలు చేయడం జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. 2013 డిసెంబర్ 9న ఈ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. మహిళల హక్కులను పర్యవేక్షించడం మరియు సురక్షితమైన పని వాతావరణాన్ని అందించాల్సిన అవసరాన్ని గుర్తిస్తూ నిర్దేశించిన మార్గదర్శకాలను జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే లైంగిక వేధింపులపై మహిళలు ఆన్లైన్లో ఫిర్యాదు చేసుకునే అవకాశం షి - బాక్స్ పోర్టల్ లో ఉందని లైంగిక వేధింపులకు గురైన మహిళలు ఎవరైనా నేరుగా షి - బాక్స్ లో తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని దీనికై మహిళ భద్రతకై ఏర్పాటు చేయబడిన హెల్ప్లైన్ 181 కు ఫోన్ కాల్ చేసి మహిళల సమస్యలను తెలుపవచ్చునని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహర్, డిఆర్ఓ మలోలా, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమణి, డి. వి. విభాగం సోషియల్ కౌన్సిలర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై సమీక్ష నిర్వహణ

### అభివృద్ధి,పనులు ప్రతిపాదనల పరిస్థితి ఏంటి

### డంపింగ్ యార్డు పనులు త్వరితగతిన చేపట్టాలి

### క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి సమీక్ష

**అనంతపురం, కార్పొరేషన్, జులై 14 ( రిపబ్లిక్ న్యూస్ ):**
నగర పాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ స్థలాల ఆక్రమణపై వెంటనే నోటీసులు ఇవ్వాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, అడిషనల్ కమీషనర్ పావని, ఎస్ఈ చంద్రశేఖర్, పబ్లిక్ హెల్త్ ఆదినారాయణ, ఈఈ షాకీర్, డిఈ నరసింహులు, టౌన్ ప్లానింగ్ అధికారిణి శిరీష ఇతర అధికారులు



పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ సమావేశంలో డంపింగ్ యార్డ్, మున్సిపల్ స్థలాల ఆక్రమణ, పరిశుభ్రత, నగరంలో అభివృద్ధికి పనుల వివరాలకు సంబంధించి నివేదికలు, ఇది వరకే అనుమతులు పొందిన పనులు ఎంత వరకు వచ్చాయన్న వాటి గురించి చర్చించారు. ముఖ్యంగా మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై ఇది వరకే వచ్చిన ఫిర్యాదుల మీద ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఆరా తీశారు. గత ఐదేళ్లలో మున్సిపల్ స్థలాల కబ్జా జరిగినట్టు ఫిర్యాదులు వచ్చాయని ఇటువంటి వాటిపై సర్వేలు నిర్వహించాలన్నారు. ఎక్కడైతే స్థలాలు ఆక్రమణకు గురయ్యాయో వాటిని గుర్తించాలన్నారు. సంబంధిత స్థలాల్లో ఉన్న వారికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. డంపింగ్ యార్డ్ లో చెత్తను క్లియర్ చేసే పనులు త్వరగా ప్రారంభించాలన్నారు. అక్టోబర్ 2 నాటికి చెత్త లేకుండా చేయాలని ఆదేశించారు. డంపింగ్ యార్డ్ తరలింపు అంశంపై కూడా కమిషనర్ తో చర్చించారు. అలాగే నగరంలో ఇప్పటికే జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు ఎంత వచ్చాయన్నది తెలుసుకున్నారు. కొత్తగా చేపట్టాల్సిన వాటిపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. తాము కాలనీల్లో తిరుగుతున్నప్పుడు అక్కడక్కడ అపరిశుభ్రత కనిపిస్తోందని.. శానిటేషన్ సిబ్బంది పని తీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. సిబ్బంది పనితీరులో ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించగా,

# వైసీపీ కుట్రలతో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తుంది

### : మాజీ మంత్రి దేవినేని ఉమా

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 14 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను లక్ష్యంగా చేసుకుని పనిచేస్తుండగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో సహా తీవ్ర నిరాశలో ఉన్నారని, రాష్ట్రంలో గందరగోళం సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకుడు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి సాయిపురం కాలనీలో జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేవినేని ఉమా మాట్లాడుతూ, "వైసీపీ



నాయకులు ప్రజల మధ్యకు వెళ్లే ధైర్యం లేక, పార్టీ మీటింగ్‌లు, ప్రెస్ మీట్‌లలో కూర్చొని పిచ్చికూతలు కూస్తున్నార న్నారు. పల్నాడు, బంగారు పాళ్యం, గుడివాడ వంటి ఘటనలు జగన్‌మోహన్ రెడ్డి కుతంత్రాల్లో భాగమే. అహంకారం, మదంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వయసు, స్పీకర్ అయ్యన్న, కొల్లు రవీంద్ర వంటి నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సానుభూతి పొందాలని చూస్తున్నారన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు, చర్యలు ఉన్మాదం కాకపోతే మరేమిటి?" అని ప్రశ్నించారు. జైలుకు వెళ్లడం ద్వారా సానుభూతి పొందాలని భావిస్తున్నారు, కానీ ప్రజలు వారి కుట్రలను గుర్తిస్తున్నారు" అని ఆయన విమర్శించారు. అమరావతిలో బిట్స్ పిలానీ కొత్త క్యాంపస్ ఏర్పాటును శుభసూచకంగా పేర్కొన్న దేవినేని ఉమా, "కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించి పనిచేస్తోంది. అమరావతిలో బిట్స్ పిలానీ క్యాంపస్ స్థాపన రాష్ట్రానికి గర్వకారణం. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం సుపరిపాలన దిశగా పయనిస్తోంది" అని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో స్థిరమైన అభివృద్ధి, పారదర్శక పాలనను అందిస్తుందని, వైసీపీ రాజకీయ కుట్రలు ప్రజల ముందు నిలబడవని దేవినేని ఉమా ఉద్ఘాటించారు.

# బుద్ధుని కొండలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి శిక్షించాలి.

### బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ చందు డిమాండ్





**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) జూలై 14**
అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం అంకిశెట్టిపల్లి పంచాయతీలోని బుద్ధుని కొండలో బుద్ధుని విగ్రహాలపై పలుమార్లుగా దాడులకు పాల్పడుతున్న ముష్కరులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు గారు డిమాండ్ చేశారు.

గత రెండు మూడు రోజుల క్రితం బుద్ధుని కొండలో బుద్ధుని విగ్రహం తల నరికి చేతిలో పెట్టి విధ్వంసం సృష్టించడానికి ప్రయత్నం చేసిన ముష్కరులను పోలీసులు గుర్తించాలని... గతంలో ఎలాంటి పటిష్టమైన చర్యలు పోలీసు వారు చేపట్టకపోవడం వల్ల మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావతమవుతున్నాయని వీరు వాపోయారు. తాలూకా సిఐ కళా వెంకట్రావు గారు దుండగులను పట్టుకోవడంలో విఫలమై నిరసన వ్యక్తం చేస్తున్న నిరసన కారణ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని వీరు హితవు పలికారు.

ఈరోజు ప్రజా సమస్య పరిష్కార వేదిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో మదనపల్లి ప్రజా సంఘ నాయకులు సబ్ కలెక్టర్ గారికి బుద్ధుని కొండలో జరిగిన పరిణామాల పట్ల పోలీసుల దుశ్చర్యల పట్ల, అక్రమ కేసులు బనాయించడం పట్ల కూలంకసంగా చర్చించి పోలీసులపై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ గారికి తగు సూచనలు చేశారు.

అనంతరం వీరు కార్యాలయం బయటకు వచ్చి మాట్లాడుతూ.. మదనపల్లి పోలీసులు దుండగులు పట్టుకోవడంలో విఫలమయ్యారని, ఎస్పీ గారు తన సొంత రాజ్యాంగాన్ని అమలుపరచుకొని నానా హైరానా పట్టిస్తున్నారని , ఎస్పీ గారి దుశ్చర్యలపై కర్నూలు రేంజ్ డీఐజీ ఆఫీసర్ కి కంప్లైంట్ చేశామని వీరు తెలియజేశారు... మదనపల్లి పోలీసులు ఎస్పీ ఆగడాలు ఇలాగే కొనసాగితే... ఈనెల 28న చలో మదనపల్లి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తామని.. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని, దక్షిణాది రాష్ట్రాల నాయకులను ఆహ్వానించి పోలీసుల తీరును ఎండగడతామని వీరు హెచ్చరించారు. పోలీసులు వైఫుల నిరసిస్తూ కార్యాలయం బయట పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎస్పీ విద్యాసాగర్ నాయుడు గారి పైన, కళా వెంకట్రావు గారి పైన డీజీపీకి ఫిర్యాదు చేస్తామని వీరు తెలియజేశారు. సత్వరమే పోలీసు యంత్రాంగం ఈ కేసును పటిష్టంగా తీసుకొని దుండగులను పట్టుకొని శిక్షించి, భవిష్యత్తులో పటిష్ట బందోబస్తు ఏర్పాటుకు కృషి చేయాలని వీరు హితవు పలికారు. కార్యక్రమంలో.. బహుజన సేన నాయకులు గిన్నెల మనోహర్ రెడ్డి, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు ముత్యాల మోహన్, బురుజు రవిశంకర్,

చాట్ల బయన్న, మరియు ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు శేఖర్ గారు,రాఘవేంద్ర యాదవ్, బ్యాంకు శీనన్న,కుమ్మ హరిబాబు, బీసీ నాయకులు జయశంకర్, బడికలపల్లి నర్సింహులు, భాను ప్రకాష్, సొట్ట రెడ్ శేఖర్, సిద్దిగల నరేష్, బురుజు రెడ్డి ప్రసాద్ పలక ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# బనగానపల్లెలో భక్తి శ్రద్దలతో కౌడే పీర్ల వేడుకలు

### ముత్తుమియావీధిలో పూజలందుకుంటున్న షహజాదే ఖాసిం (తేల్వాలే బాసుబై పీరు) పీర్లు

**బనగానపల్లె,జులై 14 (రిపబ్లిక్ న్యూస్)**
బనగానపల్లె పట్టణంలో ప్రతి ఏటా మోహర్రం పండుగ అనంతరం ఎనిమిదో రోజున నిర్వహించే కౌడె పీర్ల వేడుకలు సోమవారం రాత్రి అత్యంత వైభవంగా ముగిసాయి. స్థానిక స్థానిక ముత్తుమియా వీధిలోని తేవాలే బాషా స్వగృహంలో ఏర్పాటైన చావిడీలో మొహరం పదోరోజున షహదత్ ముగిసిన రెండో రోజున షహజాదే ఖాసిం వీర్లను కూర్చోబెడతారు.1933లో నవాబుల కాలం నుంచి అబ్దుల్ రజాక్ (తేల్బాషా) ఈ సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి ఈనాటి వరకు సుమారు 92 ఏళ్లుగా ఆయన కుటుంబీకులుగా ఈ సంప్రదాయం కొనసాగిస్తూ వస్తున్నామని ముజవర్ మహమ్మద్ యూసుఫ్ తెలిపారు. ఈ వీర్లతో పాటు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ముస్లింలతో పాటు హిందువులు కూడా పీర్ల చావిడీలలో షహజాదే ఖాసిం పీర్లను, ఇమాం ఖాసీం, అలీ అక్బర్ పీర్లను కూర్చోబెట్టి పూజలు నిర్వహిస్తారు. బనగానపల్లెలో సుమారు 80 చోట్ల పీర్లచావిడీల్లో పీర్లను కూర్చోబెట్టి భక్తి శ్రద్ధలతో పూజలు



నిర్వహించి మొహరం ముగిసిన ఎనిమిదో రోజున వీర్లచావిడీల్లోని పీర్లను ముత్తుమియా వీధిలోని తేలాబాషా ఇంటివద్ద ఉ న్న షహజాదే ఖాసీం పీర్ల వద్దకు సరిగేసుగా వచ్చి అక్కడ ఏర్పాటుచేసిన గుండం చుట్టు ప్రదక్షిణలు చేసి తిరిగి తమ చావిడీల వద్దకు వెళ్లి పీర్లను నిమజ్జనం చేయడంతో ఈ వేడుకలు ముగుస్తాయి. పట్టణంలోని పీర్లన్ని ముత్తుమియా వీధిలోని షహజాదే ఖాసిం పీర్లను దర్శించుకుని వెళ్లిన తర్వాత మల్లిస్ కార్యక్రమాలు పూర్తిచేసి షహజాదే ఖాసిం పీర్లను తీసుకుని చావిడీ ఎదురుగా ఏర్పాటు చేసిన రెండు అగ్నిగుండాల్లోని నిప్పులమీద నడుస్తూ, మూడుసార్లు ప్రదక్షిణలు చేస్తారు. తర్వాత హసన్, హుస్సేన్, హిమాం హుసేన్ అంటూ ఊరేగింపుగా బయలుదేరి అస్తానం, నవాబుకోటకు వెళ్లి అక్కడి పీర్లను కలిసి తిరిగి తమ స్వస్థలం చేరుకుని పీర్లను చల్లదనం చేయటంతో వేడుకలు ముగుస్తాయి. కౌడె పీర్ల సరిగేసు కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున హిందూ, ముస్లింలు తరలి వచ్చి మొక్కులు చెల్లించుకునేందుకు రావటంతో పట్టణంలోని వీధులన్ని కిక్కిరిసి పోయాయి.

# రామాయపట్నం అనుబంధంగా జేఎస్‌డబ్ల్యూ ఉక్కు

### స్టీల్ ప్లాంట్ ఏర్పాటు దిశగా అడుగులు

### లింగసముద్రంలో ఐరన్ ఓర్ కేటాయింపునకు ఎన్‌వోసీ

%కందుకూరు, జూలై 14
నెల్లూరు జిల్లాలోని రామాయపట్నం పోర్టుకు అనుబంధంగా మరో భారీ పరిశ్రమ ఏర్పాటు కానుంది. ప్రఖ్యాత జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఇక్కడ ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయనుంది. దీని కోసం రామాయపట్నం పరిసరాల్లో భూ కేటాయింపులు చేయాలని గత ప్రభుత్వంలోనే దరఖాస్తు చేసుకోగా..ప్రస్తుతం ఆ దిశగా చకచకా అడుగులు పడుతున్నాయి. ఉక్కు రంగంలో జేఎస్‌డబ్ల్యూకు మంచి పేరు ఉండడంతో ఈ పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన తోడ్పాటు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తంచేసి..అవసరమైన అనుమతుల మంజూరుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది. పోర్టు సమీపంలో భూ కేటాయింపునకు అంగీకరించడంతోపాటు లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాల్లో ఇనుప ఖనిజ నిక్షేపాలున్న కొండలు, ఇతర ప్రభుత్వ భూములు కూడా ఆ సంస్థకు కేటాయించాలని నిర్ణయించింది. ఈ మేరకు లింగసముద్రం మండలంలో ఐరన్ ఓర్ నిక్షేపాలున్న పలు గ్రామాల పరిధిలోని ప్రభుత్వ భూములు, కొండలను 726 ఎకరాల విస్తీర్ణం మేర జేఎస్‌డబ్ల్యూ గ్రూప్‌నకు మైనింగ్ కోసం అప్పగించేందుకు ఎన్‌వోసీ ఇస్తూ లింగసముద్రం తహసీల్దారు సీతామహాలక్ష్మి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపారు. ఈ ఎన్‌వోసీ సమర్పించి ఐదు నెలలు గడవగా తాజాగా విషయం వెలుగులోకి వచ్చింది. ప్రకాశం,నెల్లూరు జిల్లాల సరిహద్దు మండలాల్లో 9.14 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఐరన్ ఓర్ నిక్షేపాలున్నట్లు జియోగ్రాఫికల్ సర్వే అధికారులు గతంలోనే నిర్ధారించారు.

ఈ క్రమంలో లింగసముద్రం మండలంలోని నాలుగు గ్రామాల్లో భూకేటాయింపులకు ఎన్‌వోసీ జారీచేశారు. మండల కేంద్రమైన లింగసముద్రంలో 19.78 ఎకరాలు, తిమ్మారెడ్డిపాలెంలో 150.76 ఎకరాలు, ఆర్ఆర్ పాలెంలో 21 ఎకరాలు, జంగంరెడ్డికండ్రికలో వివిధ సర్వే నంబర్లలో ఉన్న 423.33 ఎకరాల ప్రభుత్వ భూమితోపాటు, రైతులకు సంబంధించిన 111 ఎకరాల పట్టాభూములను, ఎర్రారెడ్డిపాలెంలో 3.46 ఎకరాలను జేఎసడబ్ల్యూ ఐరన్‌ఓర్ మైనింగ్‌కు అప్పగించేందుకు ఎన్‌వోసీ జారీచేశారు.

# ఢిల్లీలోని పలు పాఠశాలలకు బాంబు బెదరింపులు

### అప్రమత్తమైన పోలీసులు తనిఖీలు

న్యూఢిల్లీ,జూలై14 :దేశంలో బాంబు బెదిరింపులు తమాషాగా మారాయి. ఢిల్లీలోని పలు పాఠశాలలకు సోమవారం ఉదయం ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీలోని చాణక్యపురిలో గల నేవీ స్కూల్, ద్వారక ప్రాంతంలోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలకు సోమవారం ఉదయం బాంబు బెదిరింపులు వచ్చాయి. రెండు పాఠశాలలకు ఫోన్ చేసిన ఆగంతకులు స్కూల్స్ ఆవరణలో బాంబులు పెట్టినట్లు– బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పాఠశాలల యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన ఢిల్లీ పోలీసులు రెండు పాఠశాలల్లోనూ తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు– పోలీసులు వెల్లడించారుద

# రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ

### ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్




హైదరాబాద్,జూలై14: రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో 'శ్రీమద్భాగవతం-పార్ట్1' చిత్రీకరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ దీన్ని రూపొందిస్తోంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ రాష్ట్రానికి గర్వకారణం. రామోజీరావు ఫిల్మ్‌సిటీ-ని అద్భుతంగా నిర్మించారు. నేను యూనివర్సల్ స్టూడియో చూడలేదు. రామోజీ ఫిల్మ్‌సిటీ-.. దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో. ఇది తెలంగాణలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నా. శ్రీమద్భాగవతం సినిమా తీయాలన్న ఆలోచన వచ్చినందుకు మూవీ టీమ్‌ను అభినందిస్తున్నా. నలభయేళ్ల క్రితం రామాయణం సీరియల్ అందరికీ చేరువైంది. కొవిడ్ సమయంలో మళ్లీ ఆ సీరియన్‌ను టెలికాస్ట్ చేస్తే ప్రపంచ రికార్డు సృష్టించింది. 2035లోపు తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా ఉండేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. దీనికోసం 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకుంటు-న్నాం. ఇందులో సినీ రంగానికి ప్రత్యేక చాప్టర్ ఉంటు-ంది. నాడు రామానంద్ సాగర్ తీసిన రామాయణం సీరియల్ ఎంత పాపులర్ అయిందో.. 'శ్రీమద్భాగవతం పార్ట్-1' కూడా అంత హిట్ అవ్వాలని కోరుకుంటున్నట్లు రేవంత్‌రెడ్డి అన్నారు.

---------------

# పాతబస్తీ పాడుబడ్డ ఇంట్లో అస్థిపంజరం కలకలం

### దర్యాప్తు చేపట్టన పోలీసులు

హైదరాబాద్,జూలై14: నగరంలోని ఓ ఇంట్లో మనిషి అస్థిపంజరం ఉండటం కలకలం రేపింది. హబీబ్‌నగర్ పీఎస్ పరిధిలోని నాంపల్లి మార్కెట్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సౌత్ వెస్ట్‌జోన్ డీసీపీ చంద్రమోహన్ ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఏడేళ్లుగా ఆ ఇంటిలో ఎవరూ లేరని.. యజమాని విదేశాల్లో ఉన్నారని స్థానికులు తెలిపారు. అస్థిపంజరం ఎవరిదనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. క్లూస్‌టీమ్ అక్కడికి చేరుకుని ఆధారాలు సేకరించింది. ఇటీవల ఓ యువకుడు శిథిలావస్థలో ఉన్న ఆ ఇంటిలోకి వెళ్లినట్లు సమాచారం. లోపల అస్థిపంజరాన్ని వీడియోలో రికార్డు చేశాడని.. అది వైరల్ కావడంతో యువకుడిని పోలీసులు విచారించినట్లు తెలిసింది. క్రికెట్ బాల్ ఆ ఇంట్లో పడటంతో తీసుకునేందుకు వెళ్లానని యువకుడు తెలిపినట్లు సమాచారం.

# అటవీశాఖలో ఖాళీల భర్తీకి సర్వీస్ కమిషన్ నిర్ణయం

అమరావతి,జులై14: రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఏపీపీఎస్సీ గుడ్ న్యూస్ చెప్పింది. అటవీ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి సోమవారం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ శాఖలో జనరల్, లిమిటెడ్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి 691 పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసింది. జులై 16 నుంచి అభ్యర్థులు దరఖాస్తు చేసుకో వచ్చని వివరించింది. ఈ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునేందుకు ఆగస్టు 5వ తేదీ ఆఖరు అని స్పష్టం చేసింది. మరిన్ని వివరాలు వెబ్‌సైట్‌లో ఉన్నాయని పేర్కొంది.

--------------

# కృష్ణా, గోదావరి జలాల్లో వాటాకు పట్టు

### 16న జరిగే సమావేశంపై కసరత్తు

హైదరాబాద్,జులై14(:: కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని, న్యాయపరంగా రావాల్సిన నీటి వాటాల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులకు వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులతో పాటు– ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్నారు. కృష్ణాతో పాటు– గోదావరి జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించుకోవటంతో పాటు– , ఇంతకాలం జరిగిన అన్యాయానికి శాశ్వతమైన పరిష్కారాలను సాధించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆయన సూచనలతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ కు లేఖ రాశారు. ఈనెల 16న ఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రితో సమావేశమై తెలంగాణ నీటి వాటాల సాధనతో పాటు–, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులు, నీటి కేటాయింపులు, కొత్త ప్రాజెక్టులకు పట్టుబట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. 'కృష్ణా నదీ జలాల వినియోగంలో ఇంతకాలం తెలంగాణకు తీరని ద్రోహం జరిగింది. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైంది. తెలంగాణకు 299 టీ–ఎంసీలు మాత్రమే నీటి వాటాకు అంగీకరించి ఏపీకి 512 టీ–ఎంసీలు కట్టబెట్టింది. శ్రీశైలం ఎగువన ఏపీ అక్రమంగా నిర్మించుకున్న ప్రాజెక్టులన్నింటికీ వంత పాడి, కృష్ణా నీళ్లను ఏపీ యధేచ్ఛగా మళ్లించుకుంటే మౌనం వహించింది. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణాపై నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు ఇవ్వకుండా అసంపూర్తిగా వదిలేసింది. అటు– గోదావరిపై తుమ్మిడిహెట్టిపై చేపట్టిన ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును రూ.11 వేల కోట్లు– ఖర్చు చేసిన తర్వాత పక్కనబెట్టింది. దానికి బదులు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రూ. లక్ష కోట్లకు పైగా ప్రజాధనం దుర్వినియోగం చేసిందని ప్రకటనలో పేర్కొన్నారు.

## గాంధీనగరం వైయస్సార్సీపి బూత్ కన్వీనర్ చంద్రశేఖర్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించిన చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ జి శ్రీనివాసులు





**రామకుప్పం జులై 14 ( రిపబ్లిక్ న్యూస్ )** రామకుప్పం మండలం...గాంధీనగరం గ్రామానికి చెందిన వైయస్సార్సీపి బూత్ కన్వీనర్ చంద్రశేఖర్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించిన చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ జి శ్రీనివాసులు(వాసు)అన్న గారు సర్పంచ్ గోవిందప్ప మాజీ సర్పంచ్ రఘు రమణ కేశవరెడ్డి సుగుణప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పరిష్కార వేదికపై నందిగామ ఆర్డీవో నివేదిక



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 14 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ ఆర్డీవో శ్రీ కె. బాలకృష్ణ ఆధ్వర్యంలో పి జి ఆర్ యస్ కార్యక్రమం 14 జూలై 2025 న నందిగామ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా మొత్తం 20 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. వాటిలో:రెవెన్యూ శాఖ - 9 సర్వే శాఖ - 3 మున్సిపల్ శాఖ - 2 రిజిస్ట్రేషన్ - స్టాంప్స్ శాఖ - 2 నీటిపారుదల, పౌర సరఫరాలు, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల నుండి ఒక్కొక్క దరఖాస్తు చొప్పున వచ్చినవి.సంబంధిత శాఖలు ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీవో సూచించారు.

## "సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి తెలుగుదేశం"



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 14 (రిపబ్లిక్ న్యూస్)**

కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 24 వ వార్డు మిట్టగూడెం నందు కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికి తిరిగి ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా. ఈ కార్యక్రమంలో 24 వ వార్డు కౌన్సిలర్ సాదిపాటి రాజు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "బహు జన గణ మన" దీర్ఘ కవిత రచనను ఆవిష్కరించిన సామినేని ఉదయభాను.



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 14 (రిపబ్లిక్ న్యూస్)**

జగ్గయ్యపేట పట్టణం, ప్రముఖ కవి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్ రాసిన "బహు జన గణ మన" అనే దీర్ఘ కవిత రచనా పుస్తకాన్ని ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను వారి గృహం నందు ఆవిష్కరించారు.

## బహుజన సేన కుప్పం మండల అధ్యక్షులు మునుస్వామి పురం గ్రామం,వేలుని పరామర్శించిన బహునజ సేన నేతలు



**కుప్పం జులై 14, (రిపబ్లిక్ న్యూస్)**బహుజన సేన కుప్పం మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు మునిస్వామి పురం, గ్రామంలో యుండు,వేలుగత కొంత కాలంగా అనారోగ్యం తో బాధపడుతూ నిన్నటి రోజున హాస్పిటల్ నుండి డీఛార్జి అయి ఇంటికి వచ్చిన తరువాత వారిని బహుజన సేన నేతలు వెళ్లి పరామర్శించి, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు అన్న గారికి ఫోన్ ద్వారా వేలు అన్న గారితో మాట్లాడి దెర్యం గా ఉండాలని వారికీ బహుజన సేన అండగా ఉంటుందాని తెలియజేశారు.ఈ కార్యక్రమం కి బహుజన సేన రాష్ట్రా కార్యదర్శి గోవిందప్ప, జిల్లా ఉపాధ్యక్షులు కుమార్ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి,శివకుమార్, ములకలపల్లి పంచాయతీ అధ్యక్షులు రాము, కుప్పం ఎన్టీఆర్ కాలనీ వార్డ్ఇంచార్జ్ అరుల్ దాస్ రాళ్లు బూదుగురు పంచాయతీ అధ్యక్షులు వెంకటేష్ అబ్బ కల దొడ్డి పంచాయతీ అధ్యక్షులు సుబ్బన్న పాల్గొనడం జరిగినది

# నిమ్న వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా అడుగులేయండి

- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి
- పథకాలను సద్వినియోగం చేసుకునేలా చేయిపట్టి నడిపించండి
- బ్యాంకు రుణాల మంజూరుతో పేదవాని ఇళ్లను నిలబెట్టండి
- స్వయం ఉపాధి కార్యక్రమాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలి
- పీ4 విధానంతో అణగారిన వర్గాల జీవితాల్లో కొత్త వెలుగులు
- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 14 (రిపబ్లిక్ న్యూస్)** రాజ్యాంగ అధికరణ 338 ప్రకారం ఏర్పడిన జాతీయ ఎస్సీ కమిషన్. షెడ్యూల్డు కులాల సాంఘిక, ఆర్థిక అభివృద్ధిలో విశేష కృషిచేస్తోందని. అధికారులు కూడా క్రమశిక్షణ, నిబద్ధతతో నిమ్న వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా అడుగు లేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఏవీఎస్ రెడ్డి వీసీ హాల్‌లో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్, డైరెక్టర్ డా. జి.సునీల్ కుమార్‌బాబు. కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో కలిసి జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎస్సీ జనాభా (2011 సెన్సస్ ప్రకారం 18.32 శాతం), ఎస్సీ వర్గాల్లో అక్షరాస్యత, వివిధ పథకాల అమలు, ఆరోగ్యం, పోషణ, భూ పంపిణీ, నవోదయం తదితర అంశాలను కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎక్కడా ఎప్పుడూ లేని విధంగా పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పీ4 విధానాన్ని అమలుచేస్తోందని. జిల్లాలో మార్గదర్శుల ద్వారా బంగారు కుటుంబాల అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం చొరవ చూపుతున్నట్లు వివరించారు. తల్లికి వందనం పథకం అమలుతో పాటు మెగా పీటీఎం ఫలితాలను వివరించారు. కమిషన్ సభ్యుల విలువైన సూచనలను పరిగణనలోకి తీసుకొని ఎస్సీ సంక్షేమంలో జిల్లాను నెం.1గా నిలిపేందుకు సమష్టిగా కృషిచేయనున్నట్లు తెలిపారు. సాంఘిక సంక్షేమం, ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి, పాఠశాల విద్య, గ్రామీణ నీటి సరఫరా, డ్వామా, గృహ నిర్మాణం తదితర శాఖలు తమ పరిధిలో ఎస్సీల సమగ్రాభివృద్ధి కి అమలుచేస్తున్న కార్యక్రమాల ప్రగతిని అధికారులు వివరించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసులు, వాటిలో పురోగతిని, గ్రామాల్లో సైతం సీసీ కెమెరాల ద్వారా నిఘా వంటి విషయాలను సీపీ ఎస్వీ రాజశేఖరబాబు వివరించారు.

### ఫిర్యాదులపై తక్షణం స్పందించాలి:

ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ అట్రాసిటీకి సంబంధించి ఎస్సీల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మూడు నెలలకోసారి తప్పనిసరిగా డిస్ట్రిక్ట్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. చట్ట ప్రకారం పరిహారం, ఉపాధి కల్పన తదితరాలపై చర్యలు తీసుకోవాలన్నారు. గౌరవ ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా పీఎం ఆవాస్ యోజన ద్వారా పేదలకు ఇళ్లు నిలబెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక మద్దతుకు అదనంగా బ్యాంకులు త్వరిత గతిన రుణాలు మంజూరు చేయాలన్నారు. పీఎంఈజీపీ, స్టాండప్ ఇండియా, పీఎం ముద్రా యోజన తదితర పథకాలకు బ్యాంకు రుణాల మంజూరుకు బ్యాంకర్లు చొరవచూపాలని, క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ (సీజీటీఎంఎస్ఈ) కవరేజీ ద్వారా పూచీకత్తులు లేని రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం ఉపాధిపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీ, ఉద్యోగుల పదోన్నతుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ జాప్యం ఉండరాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రారంభించిన పీ4 విధానంతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులకు అవకాశం ఉందని రాంచందర్ పేర్కొన్నారు. ఎస్సీ రైతులను ఉద్యాన పంటల సాగు దిశగా ప్రోత్సహించడం ద్వారా మెరుగైన ఆదాయాలు పొందేలా చూడొచ్చన్నారు.సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా షెడ్యూల్డు కులాల సంక్షేమాధికారి జి.మహేశ్వరరావు, డీసీపీ కేజీవీ సరిత, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపండి.

### అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించ వహించకండి. - జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 14 (రిపబ్లిక్ న్యూస్)** సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారులకు వారి సమస్యలను సావధానంగా విని అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలకు పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపాలన్నారు. ఎప్పటికప్పుడు పరిష్కరించడంతోపాటు పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్. లేకుండా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు రెవిన్యూ పరమైన అంశాలతో పాటు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పిస్తారన్నారు.

### 176 అర్జీల స్వీకరణ:

రెవెన్యూ శాఖకు సంబంధించి 55, విద్య 27, పోలీస్ 25, ఎంఏయుడి 12, డిఆర్‌డిఏ 10,ఏపిఎస్‌డబ్ల్యూఆర్ఐఎస్ 4, పౌరసరఫరాలు 4, ఏపిసిపిడిసిఎల్ 4, హెల్త్ 4, పంచాయతీరాజ్ 4, ఇంటర్‌మీడియట్ 3, ఏపిఎస్ఆర్‌టిసి 2, విభిన్నప్రతిభావంతులు 2, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు 2, జిఎస్‌డబ్ల్యూఎస్ 2, సర్వే 2, నేషనల్ హైవేస్ 2, సోషల్ వెల్ఫేర్, ఆర్‌డబ్ల్యూఎస్, కలెక్టరేట్ విద్య, పశుసంవర్ధక, ఉపాధి హామి, హౌసింగ్ మార్కెటింగ్, గనులు భూగర్భ, అటవీ, వ్యవసాయ, కో ఆపరేటివ్, లీడ్ బ్యాంకు మేనేజర్ కు సంబంధిం చి ఒక్కొక్క ఆర్జీతో కలిపి మొత్తం 176 ఆర్జీలు స్వీకరించ డం జరిగింది ఇందులో 81 ఆర్జీలు స్వయంగాను 95 ఆర్జీలు అన్‌లైన్ ద్వారా స్వీకరించినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు. కార్యక్రమం లో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి మండల, డివిజన్ స్థాయి అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు.

### నందిగామ నియోజకవర్గంలో వైసీపీ నేతల క్రూర రాజకీయాల పై

# ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆగ్రహం.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 14 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ నియోజకవర్గంలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి, అరాచకాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన వైసీపీ నేతలు ఇప్పటికీ సిగ్గులేకుండా రెచ్చగొట్టే వ్యాఖ్య లు చేస్తున్నారని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేత మొండితోక అరుణ్ కుమార్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఆమె గట్టిగా తిప్పికొట్టారు. "నందిగామ నియోజకవర్గంలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్నదమ్ములు కెలికి కెలికి నాశనం చేశారు. వారి దుర్మార్గాలకు ప్రజలు బుద్ధి చెప్పి, ఎన్నికల్లో 11 సీట్లతో చీదరించుకున్నారు. అయినా, సిగ్గులేకుండా 'రప్ప రప్ప' అంటూ మీటింగ్‌లు పెట్టి, కార్యకర్తలను రెచ్చగొట్టి బలిచేస్తున్నారు," అని తంగిరాల సౌమ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని దూసుకెళ్తుందని, ఈ ప్రగతిని ఎవరూ ఆపలేరని ఆమె స్పష్టం చేశారు. "చంద్రబాబు నేర్పిన సంస్కారమే మమ్మల్ని ఆపుతోంది. లేదంటే, వైసీపీ నేతల క్రూర రాజకీయాలకు ఎటువంటి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం," అని ఆమె హెచ్చరించారు.అధికారం కోల్పోయిన తర్వాత కూడా వైసీపీ నాయకులు జగన్ రెడ్డి నేతృత్వంలో అసత్య ఆరోపణలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలతో రాష్ట్ర శాంతిని భగ్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. "ఇంకా జ్ఞానోదయం కాకుండా నోరు అదుపులో పెట్టుకోకపోతే, వైసీపీ నేతలు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారు, మొండితోక సోదరులు ఖమ్మం కి కూడా పరిమితం కాకుండా అయిపో తారని తంగిరాల సౌమ్య గట్టిగా హెచ్చరించారు. నందిగామ ప్రజలు కూటమి ప్రభుత్వంపై పూర్తి నమ్మకంతో ఉన్నారని, వైసీపీ గత పాలనలో అరాచకా లను సహించిన ప్రజలు ఇప్పుడు సంక్షేమ, అభివృద్ధి మార్గంలో పయనిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

## అనుచిత వాక్యాలు చేసిన తీన్మార్ మల్లన్న పై పోలీస్ స్టేషన్ యందు ఫిర్యాదు



**రాయికల్. జూలై 14.( రిపబ్లిక్ న్యూస్)**

బి.ఆర్.యస్ పార్టీ నిజామబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సి గౌరవ కల్వకుంట్ల కవితక్క గారిపై తీన్మార్ మల్లన్న (ఆలియాస్ చింతపండు అనిల్ కుమార్) అనుచిత వాఖ్యలుచేసి, వారి ఆత్మ అభిమానం దెబ్బతీసిలా మాట్లడడాన్ని రాయికల్ మండల మరియు పట్టణ బి.ఆర్.యస్ పార్టీ పక్షనా తీవ్రంగా ఖండిస్తూ, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని స్థానిక పోలీస్ స్టేషన్ యందు పిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల %డ% పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్ , ఎలిగేటి అనిల్ , మాజీ %సూవీజ% ఛైర్మన్ మారంపెల్లి రాణి , మాజీ కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, సాయికుమార్, వల్లకొండ మహేష్, మాజీ %వీూజ% దొంతి నాగరాజు, మైనార్టీ అధ్యక్షుడు చాంద్ పాషా, మాజీ %సూవీజ% వైస్ చైర్మన్ కొల్లూరి వేణు, నాయకులు భూక్య లక్ష్మి, శ్రీరాముల సత్యనారాయణ, జానా గంగాధర్, ప్రశాంత్ రావు,అడేపు కృష్ణ , లింగం గౌడ్, బాబ్లు,హరీష్ ,తిరుపతి, వినోద్, రాంచంద్రం, మహేష్, అజ్జు, కుమార్,చంద్రయ్య, దారవత్ శ్రీను, రజీనికాంత్, రాజేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలకు తిరుపతి రైలు రాదా?







**రాయికల్. జూలై 14.( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా కేంద్రమైన దాదాపు 1000 గ్రామాలకు కూడలి అధిక జనాభా కలిగి ఉన్న జగిత్యాల పట్టణానికి తిరుపతి రైలు రాకపోవడం సోషనీయం అని ప్రజలు అంటున్నారు. ఇప్పుడు కరీంనగర్ కు వస్తున్న తిరుపతి రైలు వారానికి రెండు మార్లు ఉండడం ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. దానిని ప్రతిరోజు నడిపించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ కి. అలాగే ధర్మపురి అరవింద్ కు. ప్రజలు ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చారు వాళ్లు పట్టించుకోలేరు. ఎందుకు మనము ఓట్లపుడే వీరికి జ్ఞాపకము వస్తామా అని ప్రజలు చాలా విమర్శిస్తున్నారు. అలాగే గల్ఫ్ బాధితులు బొంబాయికి భీమండికి వెళుతుంటారు. వీరి కొరకై ప్రతిరోజు పెద్దపల్లి నుండి కరీంనగర్ జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ఆర్మూర్ నిజామాబాద్ ద్వారా బొంబాయి దాదర్ వరకు రైలు నడిపించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా గతంలో స్పెషల్ ట్రైన్ కరీంనగర్ వరకు తాత్కాలికంగా నడిపి బందు చేశారు ప్రయాణికులు ఉండి కూడా రైలు నడిపించకపోవడం సోషనీయమని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా బొంబాయి వరకు అలాగే జగిత్యాలకు తిరుపతి రైలు పొడిగించాలని ప్రతిరోజు తిరుపతి రైలు ఉండాలని ప్రజలు కోరుతున్నారు




## జగిత్యాల పట్టణంలో అంగన్వాడి కేంద్రాల ద్వారా
# కుళ్ళిన కోడిగుడ్లు సరఫరా

**రాయికల్. జూలై 14.( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా కేంద్రం నుండి సరఫరా చేస్తున్న అంగన్వాడి కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్న కోడిగుడ్లు కూలినవి పట్టణంలోని రమణయ్య ఇంట్లో పిల్లలకు పెట్టుతామని చూడగా ఒక్క గుడ్డు కింద పడగా కుళ్ళినవిగా వచ్చాయని పిల్లలకు ఇచ్చే కోడి గుడ్లు ఈ విధంగా ఉండడం పిల్లలకు హాని జరిగితే ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా. అని రమణయ్య ప్రశ్నించారు ఇప్పటికైనా అధికారులు అంగన్వాడి కేంద్రాలపై దాడులు జరుపుకుంటూ పిల్లలను కాపాడాలని కోరుతున్నారు

## సిద్ధి వినాయక ట్రేడర్స్ ప్రారంభం వేడుక కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై15రిపబ్లిక్ న్యూస్** న్యాలకల్ మండలం ముంగీ గ్రామ ఆప్తుడు శ్రీకాంత్ రెడ్డి గారి సిద్ధి వినాయక ట్రేడర్స్ ముంగీ %ళ% రోడ్డున ప్రారంభం చేసిన యజమాని శ్రీకాంత్ రెడ్డి గారికీ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి వారితోపాటు బాబు పాటిల్.మనోహర్ పాటిల్ మాజీ సర్పంచ్ .మస్తాన్. శ్రీనివాస్ రెడ్డి .బీ రాజు. లక్ష్మణ్ రాథోడ్.తదితరులు పాల్గొన్నారు .ం

# ఇన్నాళ్లకు మురుగు కాలువ
# నిర్మాణ పనులు ప్రారంభం





**తాండూరు జూలై 14 (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు పట్టణం సాయిపూర్ 9వ వార్డులో ఇన్నాళ్ల కు మురుగు కాలువల నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. మంగళవారం తాండూరు పట్టణంలోని సాయిపూర్ 9 వార్డు లో మున్సిపల్ నిధుల నుండి రూ. 5లక్షలతో సైడ్ డ్రైన్ పనులుచేపట్టారు.ఈ సైడ్ డ్రైన్ పనులను సీనియర్ నాయకులు బంటు మల్లప్ప, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బంటు వేణుగోపాల్ల తో కలిసి మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి సైడ్ డ్రైన్ పనులను (మురుగు కాలువ) ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ...తాండూరు మున్సిపల్ నిధులు రూ. 5లక్షలతో సైడ్ డ్రైన్ పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పనులు నాణ్యతంగా చేసేలా చూడాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించడం జరిగిందన్నారు.అదేవిధంగా నాయకులు బంటు మల్లప్ప, బంటు వేణుగోపాల్‌లు మాట్లాడుతూ పట్టణంలోని 9 వార్డు లో గత కొన్ని ఏళ్లుగా మురుగు కాలువలు లేవని గుర్తు చేశారు ఇప్పుడు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహాకారంతో వార్డులు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ ప్రాంతంలో మురుగు కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహాకారంతో కుమ్మరి కుంటలోని మురుగు కాలువకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, కాంట్రాక్టర్ తదితరులు ఉన్నారు.

## స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై15రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని చిరు వ్యాపారులతో కలిసి స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణంలో ఎక్కువ మంది ప్రజలు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని వారికోసం ప్రభుత్వం మరియు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ప్రోత్సహించే విధంగా ఉండాలని స్వీట్ ఫుడ్ అనే కార్యక్రమాన్ని ముందుకు తీసుకొచ్చుమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు అన్నారు తదనంతరం ఎమ్మెల్యే పలు చిరు వ్యాపారుల వద్ద కు వెళ్లి వారి ఉపాధి ఎలా ఉందో అని అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ గారు మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ మరియు లబ్ధిదారులకు మంజూరి పత్రాల కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై14రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం
నారాయణాఖేడ్ మండల పరిధిలోని అంత్వర్ గ్రామం లో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి .మాట్లాడుతూ
?? రాష్ట్రంలోనీ ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు
? కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గనీకి 3500 ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 మంజూరు అవుతాయని పేర్కొన్నారు ఇల్లు రాలేదని ఎవరు అందులో చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు.
? మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు,
? ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు ఇందిరమ్మ మంజూరు అయి ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే గారు కోరారు.అనంతరం గ్రామం లో నూతన సీసీ రోడ్డు నిర్మాణనికి భూమి పూజ చేసినా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,సంగమేశ్వర్ పాటిల్, ప్రసన్న, జ్ఞానేశ్వర్ రెడ్డి,శంకర్ ముదిరాజ్,తదితర ముఖ్య నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కల్హేర్ మండలము లో నీటీ సమస్యతో
# బాధపడుతున్న గ్రామ ప్రజలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై15రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంకల్హేర్ మండలంలోని ఇంధిరానగర్ గ్రామపంచాయితీలో గత ఆరు నెలలుగా బోరు మోటర్లు పనిచేయడం లేదు.మిషన్ భగీరథ ద్వారా సరైన నీరు కూడా అందడం లేదు. ఈ సమస్యను అధికారులకు పలు మార్లు తెలిపినప్పటికీ స్పందన లేదు. గ్రామ ప్రజల తరఫున, అధికారులు, ప్రజా ప్రతినిధులు దయచేసి స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నమన్నారు.

## సంగారెడ్డిజిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి 76 ఫిర్యాదులు.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై15రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ప్రావీణ్య ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. మొత్తం 76 మంది ఫిర్యాదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్

మంగళవారం 15 జులై 2025

# ఏపిపి గా నియమితులైన రాజేష్ రెడ్డి ని ఘనంగా సన్మానించిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక..

**నంద్యాల .. జులై ..14 (రిపబ్లిక్ న్యూస్ )**
పట్టణములోని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక జిల్లా కార్యాలయములో ఏ పి పి గా నియమితులైన సీనియర్ న్యాయవాది %ూ చీ% రాజేష్ రెడ్డి ని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమల్ల రహీమ్ ఆధ్వర్యములో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు మరియు క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నెం జానయ్య, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ప్రసన్న కుమారీ, ఐక్య వేదిక జిల్లాప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి రహంతుళ్ళ, జిల్లా కార్యదర్శి మోహన్ బాబు, సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ శివరామి రెడ్డి, నంద్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి శివ శంకర్, పట్టణ ఉపాధ్యక్షులు నబి రసూల్, సభ్యులు జమాల్ బాష,ప్రభు నైవేద్యం, పాస్టర్ జోషఫ్ మరియు ఆల్ మద ద్ ఫౌండేషన్ కంప్యూటర్ సెంటర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకముల రహీం మాట్లాడుతూ న్యాయవాది రాజేశ్వర్



రెడ్డి తన వృత్తి ధర్మాన్ని నిష్పక్షపాతంగా నిర్వహిస్తూ వివిధ సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ ఒక సామాజిక బాధ్యత గల పౌరుడిగా బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్న న్యాయవాది రాజేశ్వర్ రెడ్డి కి ప్రభుత్వాము గుర్తించి వారికి ఏపీపీగా బాధ్యతలు అప్పగించినందుకు మా ఐక్యవేదిక తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. మన్నెం జానయ్య మాట్లాడుతూ రాజేష్ రెడ్డి గారు సేవా భావముతో మంచి సేవలు అందించి మరెన్నో ఉన్నత పదవులు పొందేవిధముగా దేవుడు ఆశీర్వదించాలని కోరారు.



ఏపీపీగా నియమితులైన ఎస్ ఎన్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు నాకు ఏపీపీగా నియమించడం దానికి సహకరించిన వారికి అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ తమ దగ్గరకు వచ్చిన బాధితులకు చట్టపరంగా రాజ్యాంగబద్ధంగా తగిన న్యాయం చేసే విధంగా నా వంతు బాధ్యతగా నేను పని చేస్తానని తెలియజేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో సభ్యులు శాలువ, మెమంటోతో రాజేశ్వర్ రెడ్డి ని ఘనంగా శాలువాలతో పూలదండలతో సన్మాణించడం జరిగింది.

# రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిభందనలపై అవగాహన కార్యక్రమాలు

## రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

## అతివేగం అత్యంత ప్రమాదకరంం -నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా

**నంద్యాల క్రైం, జులై 14, (రిపబ్లిక్ న్యూస్):**
పట్టణ కేంద్రంలోని నేషనల్ డిగ్రీ కాలేజ్ వద్ద విద్యార్థిని విద్యార్థులకు సోమవారం రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిభందనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా గారు మాట్లాడుతూ ఇప్పటికే ట్రాఫిక్ పోలీస్ వారి ఆధ్వర్యంలో వివిధ రకాలుగా నంద్యాల పట్టణంలో స్కూల్,కళాశాలలో ముఖ్యమైన కూడళ్లలో విద్యార్థిని విద్యార్థులకు,ఆటో డ్రైవర్లకు ఆటో స్టాండ్ ల,ఇతర వాహన డ్రైవర్లకు వివిద మార్గాల ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ గురించి,రోడ్డు భద్రత నిబంధనలు, ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు సులువుగా అర్థమయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఎందుకనగా రోడ్డు ప్రమాదాల బారిన ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు ఎవరు పడకుండా వారి జీవితాలను నష్టపరచుకోకుండా ఉండాలని మా పోలీస్ అధికారుల ఆదేశాలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. నంద్యాల పట్టణంలో సుమారుగా నేను ట్రాఫిక్ ఇన్స్పెక్టర్గా చార్జి తీసుకున్నప్పటి నుండి ఇప్పటివరకు విద్యార్థులలో చాలా తక్కువ మందికి చలానాలు విధించడం జరిగింది. కానీ కొంతమంది యువత మితిమీరిన వేగంతో హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వలన ప్రమాదాలకు కారణమై తీవ్రమైన గాయాల పాలవడమే కాకుండా ప్రాణాలు కోల్పోతూ ఇతరులను కూడా ప్రమాదంలో నెట్టే అవకాశం ఉంది. రోడ్డు ప్రమాదాలకు గురైన వ్యక్తులు జీవితంలో కోలుకోవాలంటే చాలా సమయం పడుతుంది. హెల్మెట్



ధరించడం అంటే కేవలం మోటార్ వాహన చట్టంలోని నిబంధనల కోసమో లేక పోలీసులు వేసే జరిమానా నుంచి తప్పించుకోవటం కోసమో హెల్మెట్ను ధరించడం కాకుండా మన భద్రత కోసం, మనపై ఆధారపడి ఉన్న వారి కోసం హెల్మెట్ను తప్పనిసరిగా హెల్మెట్ దరించాలి. కావున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అవగాహన కల్పించడంతోపాటు ప్రతి ఒక్కరూ లైసెన్స్ మరియు వాహనానికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గారు విధ్యార్థులకు ఈ క్రింది అంశాలపై అవగాహన కల్పించారు
ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్సులు,వాహనానికి కావలసిన సరైన దృవపత్రాలు కలిగి ఉండాలి. సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదు. నిభందనలకు వ్యతిరేకంగా వన్ వే లో రాంగ్ రూట్ ప్రయాణం చెయ్యరాదు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చేయడం, డ్రైవర్ కు ఇరు ప్రక్కన కూర్చోవడం వంటివి చేయరాదు. మితిమీరిన వేగంతో వాహనాలు నడుపరాదు. ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయరాదు. వాహనాలకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చెయ్యాలి. రహదారి ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదములు జరగటం వలన మరణాలు అంగవైకల్యాలు సంభవిస్తున్నాయి కావున ప్రతి ఒక్కరూ వేగం వద్దు ప్రాణం వద్దు అనే విషయాన్ని గ్రహించి సురక్షితంగా గమ్యం చేరాలని తెలియజేశారు.

# హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రకటన విడుదల

## రాష్ట్ర ఆర్గనైజింగ్ కమీషనర్ తుంగ శ్రీకాంత్

**అనంతపురం, క్రైమ్, జులై 14 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ కేంద్ర మానవ వనరుల, క్రీడా మంత్రిత్వ శాఖ పై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని నగరంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిషన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిషన్ తుంగ శ్రీకాంత్మాట్లాడుతూ ... దేశంలోని అన్ని రాష్ట్రాలలో గుర్తింపు పొంది, స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతోందన్నారు. ఉన్నత విద్య, ఉద్యోగాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు రిజర్వేషన్ కూడా లభిస్తోందన్నారు. రాష్ట్రం లో సంస్థ, పలు ప్రభుత్వ శాఖల, వివిధ విశ్వవిద్యాలయాల అనుమతులు పొందిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు కళాశాలల విద్యార్థులకు యోగా, మెడిటేషన్, డ్రిల్, ఆత్మ రక్షణ, డిజాస్టర్ మేనేజ్ మెంట్, సేవా కార్యక్రమాలు, స్వచ్ఛభారత్, క్లీన్ అండ్ గ్రీన్, మెడికల్ క్యాంపులు నిర్వహించడంతో పాటు ఉత్తమ విలువలు కలిగిన పౌరులుగా తీర్చిదిద్దుతూ పలు అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో లక్షల రూపాయలు వసూలు

రెండు సంవత్సరాల క్రితం చౌడికి కృష్ణ స్కౌట్స్ అండ్ గైడ్స్ అంటే తనకు ఎంతో ఇష్టమని సంస్థ అభివృద్ధికి తోడ్పడతానని తెలియపరచడంతో సంస్థలో సభ్యునిగా నియమించామన్నారు. ఆయన్ని సంస్థ రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్, వైస్ ప్రెసిడెంట్ గా నియమించి భాద్యతలు అప్పగించామన్నారు. నగరంలో రీజనల్ కార్యాలయం ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించుకున్నాడు. అయితే అతని సలహా మేరకు రాష్ట్ర వ్యాప్తంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షకుల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేయగా, జె.ఎన్.టి.యు కళాశాలలో అర్హత పరీక్ష నిర్వహించి, అదే కళాశాలలో ట్రైనింగ్ ఇవ్వడంతో పాటు, వారికి పలు కళాశాలలు, పాఠశాలల్లో శిక్షకులుగా నియామకం చేయడం జరిగిందన్నారు అదే సమయంలో రైల్వే, పోలీసు, జిల్లా కోర్టు, జె.ఎన్.టి.యు, పలు ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో చౌడికి కృష్ణ రెండు లక్షల రూపాయల నుండి మూడు లక్షల రూపాయలు వసూలు చేసాడని తమకు పలు ఫిర్యాదులు అందాయన్నారు. టయోటా ఇన్నోవా కారు పై హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బోర్డు పెట్టుకుని తిరిగి నిరుద్యోగులను మోసం చేసాడన్నారు. ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను మోసం చేసాడని తమకు పలు ఫిర్యాదులు అందాయన్నారు. దీనిపై ఎ.ఐ.ఎస్.ఎఫ్. అధ్యక్షులు ఎస్. రమణయ్య, కార్యదర్శి కుళాయిస్వామి తదితరులు ధర్నాలు నిర్వహించారు. విషయం రాష్ట్ర కార్యాలయానికి చేరిన వెంటనే, వీటిపై హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ నేషనల్ కమిటీకి వారికి తెలియపరిచామన్నారు. వెంటనే ఆయన్ని సంస్థ నుండి తొలగించి, సంస్థ పేరుతో ఉన్న కార్యాలయాన్ని మూసివేశారు. ఇది మింగుడు పడని చౌడికి కృష్ణ సంస్థ పై కక్ష కట్టి, ట్రైనింగ్ పొందిన శిక్షకులను వేరే సంస్థ అయిన 'అన్నదాత' సంస్థ నాదేనని, అందులో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి,హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ నకిలీ సంస్థ అని తప్పుడు ప్రచారం చేస్తూ... సంస్థలో ట్రైనింగ్ పొందిన శిక్షకులను రెచ్చగొట్టి, ఉద్దేశ పూర్వకంగా లేనిపోని ఆరోపణలు చేసి, ట్రైనింగ్ ఫీజు రియంబర్స్ మెంట్ చేయమని కొంతమంది వై.సీ.పీ నాయకులను, సెటిల్మెంట్ గ్యాంగ్ లను తీసుకొని సంస్థ కమిటీ సభ్యులను బెదిరించి కొన్ని కాగితాల మీద సంతకాలు తీసుకున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. అయితే గత నెల తిరుపతిలో జరిగిన హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన కార్యవర్గ ఎన్నికలలో చౌడికి కృష్ణను అనుమతించక పోవడంతో, కక్ష సాధింపు చర్యగా... తనకు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు , రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తనకు మిత్రులని, పలు మంత్రులు తనకు బాగా తెలుసని హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థను నామ రూపాలు లేకుండా చేస్తానని బెదిరింపులకు దిగుతూ ... తప్పుడు ప్రచారం చేస్తున్న చౌడికి కృష్ణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఛైర్మన్ పుల్లూరు దయాకర్, ప్రెసిడెంట్ సింగూరు మోహన్ రావు, రాష్ట్ర చీఫ్ కమిషనర్ చింటు మురళీ నాయుడు, నేషనల్ హెడ్ క్వార్టర్స్ ద్వారా నియమించబడిన స్టేట్ నోడల్ అధికారి హబీబ్ బాషా తదితరులు ఉన్నత అధికారులు కోరారు.

# ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి

## పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 130 ఫిర్యాదులు

## ఫిర్యాదిదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి చట్టపరిధిలో న్యాయం చేయాలి

## అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు

**నంద్యాల క్రైం, జులై 14, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు గారు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ గారు ఫిర్యాదిదారుల నుంచి 130 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదిదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించి చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని పోలీసు అధికారులను అడిషనల్ ఎస్పీ ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో సివిల్ తగాదాలు, కుటుంబ సమస్యలు అత్తారింటి వేధింపులు మొదలగునవి ఉన్నాయి.

# చిన్నారుల సామాజిక స్పృహ అందరికీ ఆదర్శం

## సర్వజనాస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత ప్రశంసలు

## పాకెట్ మనీ డబ్బులతో మిల్క్ బ్యాంక్ కు పరికరాలు అందజేసిన విద్యార్థులు

## మిల్క్ బ్యాంక్ సేవలు తమను ఆకట్టుకున్నాయన్న విద్యార్థులు



**అనంతపురం, ఆరోగ్యం, జులై 14 (రిపబ్లిక్ న్యూస్)** అమ్మానాన్న ఇచ్చిన పాకెట్ మనీని ఆ పిల్లలు ఇద్దరూ వృథా చేయలేదు. సమాజానికి ఎంతోకొంత తమ వంతుగా తోడ్పాటు అందించాలని భావించారు. ఆలోచన వచ్చిందే ఆలస్యం..అనంత మిల్క్ బ్యాంక్ కు అవసరమైన పరికరాలు అందజేసేందుకు ముందుకొచ్చారు. నగరానికి చెందిన ఎస్. జడ్సన్ జాన్ మోసెస్ ఇంటర్ చదుతుండగా, ఎస్.జడ్సన్ ప్రమోద్ కుమార్ తొమ్మిదో తరగతి చదువుతున్నారు. ఇద్దరూ అన్నదమ్ములే. ఇంట్లో అమ్మానాన్న ఇచ్చే పాకెట్ మనీని భద్రంగా దాచుకున్న వారిద్దరూ ఆ డబ్బును ఏం చేయాలా అని ఆలోచించారు. ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో ఇటీవల కొత్తగా ప్రారంభించిన మదర్స్ మిల్క్ బ్యాంక్ కు తమ వంతుగా ఎంతోకొంత ఉపయోగపడాలని సంకల్పించి ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలతను కలిసారు. తనకొచ్చిన ఆలోచనను ఆమెతో పంచుకున్నారు. అందుకు ఆమె అంగీకరించారు. మదర్స్ మిల్క్ బ్యాంక్ కు అవసరమైన ఒక స్టీమ్ స్టెర్ లైజర్, రెండు అమీడా బ్రెస్ట్ పంపు సెట్లు, 10 లిప్ వాల్వ్ అందజేశారు. చిన్నారుల సామాజిక స్పృహను ఆర్.ఎం.ఓ హేమలత అభినందించారు. చిన్నప్పటి నుంచే ప్రతి విద్యార్థి ఇలాంటి సేవాభావం పెంపొందించుకోవాలని కోరారు. స్టాఫ్ నర్సులు సునీత, రమ, హైమ, మదర్స్ మిల్క్ బ్యాంక్ కౌన్సిలర్లు సాయి పల్లవి, రాధ, ఎం.ఎన్.ఓ సాయి, కృష్ణ పాల్గొన్నారు.

# కామ్రేడ్ వి కె పార్వతమ్మ మృతి ఉద్యమాలకు తీరని లోటు

## నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు




**అనంతపురం, జులై 14 ( రిపబ్లిక్ న్యూస్ )** స్వాతంత్ర్య సమర యోధులు వి కె ఆదినారాయణ రెడ్డి సతీమణి వి కె పార్వతమ్మ ఆదివారం మరణించారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఓబులు వికె పార్వతమ్మ భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కామ్రేడ్ ఓబులు మాట్లాడుతూ.. పార్వతమ్మ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకంగా పనిచేసారన్నారు. మహిళా ఉద్యమ పోరాటాల్లో అనేక మంది కమ్యూనిస్టు కార్యకర్తలకు అండగా ఉంటూ కార్యకర్తలను, నాయకులను కమ్యూనిస్టు ఉద్యమంలో చురుగ్గా పాల్గొనేటట్లు ప్రోత్సహించేవారన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో విలువల కోసం పని చేసారు. కామ్రేడ్ వి కె పార్వతమ్మ మృతి వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరనిలోటన్నారు. పార్వతమ్మ మృతి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి.సావిత్రి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.రామిరెడ్డి, ఐద్వా జిల్లా నాయకురాలు చంద్రిక తదితరులు ఉన్నారు.

# ఫైనల్లో అనంతపురం డీజే టీం విజయం





**అనంతపురం, స్పోర్ట్స్, జులై 14 ( రిపబ్లిక్ న్యూస్ ):** తాడపత్రి ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత బుధవారం నుంచి సోమవారం వరకు రాయలసీమ జోన్ క్రికెట్ టోర్నీ నిర్వహించారు. క్రికెట్ టోర్నీలో దాదాపు 14 టీంలు పాల్గొన్నారు. కర్నూల్, కడప, నంద్యాల, గుత్తి, ప్రొద్దుటూరు, అనంతపురం తదితర ప్రాంతాల రాయలసీమ నుంచి క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించగా సోమవారం జరిగిన ఫైనల్ క్రికెట్ టోర్నమెంట్ లో అనంతపురం డీజే టీం ఫైనల్లో విన్నర్ గా గెలిచి కప్పు సాధించి, ప్రైజ్ మనీ 30,000 వేల రూపాయలు గెలుపొందింది. డీజే టీం కప్ గెలుచుకొని వచ్చిన ప్రతిసారి ఆ కప్ ని లూయిస్ డాగురె ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ కి అంకితం చేయబడుతుంది .రాయలసీమ జోన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు జరిగిన క్రికెట్ మ్యాచ్ కి లూయిస్ డాగురె మాజీ అధ్యక్షుడు కె. జయచంద్ర హాజరయ్యారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com